

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
మంగళవారం 17-02-2026 పేజీలు: 16


# వైసీపీకి.. దూరం.. దూరం..

2వ పేజీలో

- జిల్లాలో సమర్ధవంతమైన నేతలు లేక చతికిలపడుతున్న పార్టీ - ఒక్కొక్కరుగా పార్టీని వీడేందుకు ప్రయత్నాలు - ఇప్పటికే ముత్తంశెట్టి, ఆడారి రాజీనామా.. - పార్టీకి ఎంవీవీ దూరం - తాజాగా యలమంచిలి మాజీ ఎమ్మెల్యే కన్నబాబు పార్టీ మార్పుపై ఊహాగానాలు - టీడీపీతో టచ్‌లోకి వెళ్లినట్లు వార్తలు - ఇప్పటికే యలమంచిలి బాధ్యతలు ధర్మశ్రీకి అప్పగింత






## సముద్ర స్నానాలకు పోటెత్తిన భక్తులు

3వ పేజీలో

- సాగరతీరాన శివనామస్మరణ
- భక్తులకు మెరుగైన ఏర్పాట్లు చేసిన జీవీఎంసీ
- మెరైన్ పోలీసుల గస్తీ
- గజఈత గాళ్లతో పహారా
- భక్తులకు ప్రత్యేక బస్సు సర్వీసులు




## విశాఖ బీచ్ లో నేవి విన్యాసాలు

8 పేజీలో

## 2 రోజుల పాటు టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ పండుగ

2 పేజీలో




## దేవాలయ పవిత్ర ఆస్తుల రక్షణే నా ప్రధాన కర్తవ్యం


- ఈఓ జె. వెంకటరావు - క్షేత్ర అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక

2 పేజీలో




## నేడు రాష్ట్రపతి, రేపు ముఖ్యమంత్రి విశాఖ రాక

2 పేజీలో

# వైసీపీకి.. దూరం.. దూరం..

**విశాఖపట్నం, ప్రత్యేక ప్రతినిధి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** వైసీపీలో అసమ్మతి సెగలు ఆగడం లేదు. మాజీ ఎమ్మెల్యేలు సైతం పక్క చూపులు చూస్తున్నారు. కూటమి పార్టీలోకి జంప్ చేయడానికి ముహూర్తాలు చూసుకుంటున్నారు. స్థానిక సంస్థల సభ్యులు కూడా తట్టా బుట్టా సర్దేసుకోవాలని భావిస్తున్నారు. ఉమ్మడి విశాఖలో పార్టీని నడిపించే సమర్థవంతమైన నాయకత్వం లేకపోవడం ఆ పార్టీకి శాపంగా పరిణమించింది. ఇప్పటికే 2024 ఎన్నికల్లో ఘోర పరాభవం తర్వాత మంత్రులుగా వెలగబెట్టిన వారు సైతం పార్టీకి దూరంగా జరిగారు. మాజీ ఎమ్మెల్యేలు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు కొద్ది నెలల్లోనే కండువాలు మార్చేశారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఆడారి ఆనంద్‌కుమార్ పార్టీకి రాజనామా చేశారు. ముత్తంశెట్టి ఏ పార్టీలో చేరుకుండా ఊగిసలాడుతుండగా.. ఆడారి మాత్రం విశాఖ డెయిరీని కాపాడుకోడానికి కేంద్ర పార్టీ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. మరోవైపు విశాఖ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కూడా తన నిర్మాణ వ్యాపార సామ్రాజ్యానికి దెబ్బపడకుండా ఉండేందుకు వైసీపీకి దూరంగా దూరంలో ఒక దశలో ఆయన బీజేపీతో సంప్రదింపులు జరిపినట్లు వార్తలు వినిపించాయి. కానీ ఇప్పటి వరకు ఆయన పార్టీ మార్పుపై అధికారిక సమాచారం లేదు. ఇలా నేతలందరూ దూరం అవడంతో జిల్లాలో వైసీపీ క్రమంగా బలహీనపడింది. తాజాగా అనకాపల్లి జిల్లాలో మరో మాజీ ఎమ్మెల్యే కూడా వైసీపీని వీడేందుకు ముహూర్తాలు చూసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరోవైపు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌పై స్వపక్ష నేతలే అసమ్మతి స్వరాలు వినిపిస్తుండడం ఆ పార్టీని మరింత కలవరపెడుతోంది.

**– సమర్థవంతమైన నేత లేకనే..**

ఉమ్మడి విశాఖలో వైసీపీ పరిస్థితి అధ్వానంగా మారింది. పార్టీని నడిపించే సమర్థవంతమైన నేత లేకుండా పోయారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా జిల్లా నాయకులతో ఏ ఒక్కరూ జిల్లాపై గానీ, పార్టీపై గాని పూర్తి స్థాయి పట్టుసాధించడంలో విఫలమయ్యారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి విశాఖలో ముగ్గురు మంత్రులగా పనిచేశారు. అనకాపల్లి జిల్లాలో మాడుగుల నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన బూడి ముత్యాలనాయుడు డిప్యూటీ సీఎంగా వ్యవహరించారు. కానీ ఆయన ఎమ్మెల్యే మాదిరిగానే కేవలం నియోజకవర్గానికే పరిమితమయ్యారు. కనీసం అనకాపల్లి జిల్లాలపై కూడా ఎటువంటి ప్రభావం చూపించలేకపోయారు. అలాగే అనకాపల్లి నుంచి గెలిచిన గుడివాడ అమర్‌నాథ్ కూడా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి వెలగబెట్టారు. అనవసర ప్రకటనలు, కామెంట్లతో సోషల్ మీడియా ట్రోలర్ల చేతిలో రోస్ట్ అయిపోయారు. స్వప్రయోజనాల కోసమే తప్పా.. ఏనాడు పార్టీ శ్రేణులకు భరోసాగా నిలిచిన సందర్భాలు లేవు. దీంతో సొంత నియోజకవర్గంలోనే కేడర్‌ను నిలబెట్టుకోలేకపోయారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పర్యాటక శాఖ మంత్రిగా చేసినప్పటికీ.. ఆయన నోటి దురుసు, మహిళతో ఫోన్‌కాల్ సంభాషణలు పార్టీకి తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టాయి. మిగిలిన ఎమ్మెల్యేలు సైతం అప్పటి సీఎం జగన్ చాటు ఎమ్మెల్యేలుగా మాత్రమే ఉండిపోయాయి. ఏ ఒక్కరూ జిల్లాను శాసించే స్థాయికి ఎదగలేదు. ఇపుడదే వైసీపీ పార్టీకి శాపంగా మారింది.

**– ఇప్పటికీ బయట నేతల పెత్తనాలే..**

ఒకవైపు జిల్లాలో పార్టీ పరిస్థితి దిగజారిపోతున్నా వైసీపీ అధిష్టానం తీరు మాత్రం మారడం లేదు. ఉత్తరాంధ్రలో ఆ పార్టీకి సీనియర్ నేతలు ఉన్నప్పటికీ వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదు. బయట నేతలకే ఉత్తరాంధ్రపై పెత్తనం అప్పగిస్తూ వస్తున్నారు. ఇదే పార్టీ పరిస్థితిని మరింత దిగజారుస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ముందు విజయసాయిరెడ్డి, తర్వాత సుబ్బారెడ్డి ఉత్తరాంధ్ర ఇంచార్జ్‌లుగా వ్యవహరించారు. తాజాగా తూర్పు గోదావరి నుంచి మాజీ మంత్రి కన్నబాబు ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్‌గా నియమించారు. ఇతర జిల్లాల నుంచి నేతలు కేవలం చుట్టం చూపుకోసం, జిల్లాలో హడావుడి కోసం తప్పా.. జిల్లాలో పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం మాత్రం చేసిన దాఖలాలు లేవు. ఇపుడు కూడా విశాఖ పార్లమెంట్ స్థానానికి ఉత్తరాంధ్ర నుంచి ఒక్క నేత కూడా లేనట్లు.. వేరే జిల్లా నుంచి నేతను దిగుమతి చేశారు. విశాఖ పార్లమెంట్ పరిశీలకుడిగా ప్రకాశం జిల్లా నుంచి కదిరి బాబూరావును తీసుకొచ్చారు. విశాఖలో గానీ, కనీసం ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి ఒక్కరు కూడా విశాఖ పార్లమెంట్ స్థాయి నేత లేనట్లు ఇతర జిల్లాల నుంచి నేతలను నియమించడంతో జిల్లాపై పూర్తిస్థాయిలో పట్టుసాధించే అవకాశం లేకుండా పోయింది. వస్తున్న ఇంచార్జ్‌లు కూడా కేవలం గెస్ట్‌లుగా వచ్చే వెళుపోతున్నారు తప్పా.. పార్టీ పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం చేయడం లేదు.

**– యలమంచిలి ‘రాజు’ జంప్?**

ఉమ్మడి జిల్లాలో బలమైన నేత లేపోవడం.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా ఉండడంతో జిల్లా పార్టీ నుంచి ఒక్కొక్క మాజీ చేజారీ పోతున్నారు. తాజాగా యలమంచిలి మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు కూడా టీడీపీ గూటికి చేరేందుకు సిద్ధమవుతున్నట్లు ఊహాగానాలు చెలరేగుతున్నారు. ఇటీవల కాలంలో జరిగిన పరిణామాలు ఈ వార్తలకు మరింత బలాన్నిస్తున్నాయి. యలమంచిలి టీడీపీలో ప్రస్తుతం ఇంచార్జ్‌గా ప్రగడ నాగేశ్వరరావు ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి బాగోలేనట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేరన్న సందేహాలు ఆ పార్టీ నేతలే వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీలో ఉన్న కన్నబాబు ఇప్పటి నుంచే గ్రౌండ్‌ప్లాన్ రెడీ చేసుకుంటున్నారన్న టాక్ వినిపిస్తోంది. టీడీపీకి అభ్యర్థి లేకపోవడంతో ఆ స్థానంపై కన్నబాబు రాజు కన్నేసినట్లు చర్చ జరుగుతోంది. ఇందుకోసం ఇప్పటికే టీడీపీ అధినాయకులతో మంతనాలు కూడా జరిపినట్లు వైసీపీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో వైసీపీ ఒక అడుగు ముందుకేసి కన్నబాబురాజును యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త పదవి నుంచి తప్పించింది. ఆయన స్థానంలో కరణం ధర్మశ్రీకి యలమంచిలి బాధ్యతలు అప్పగించింది. కన్నబాబురాజు టీడీపీతో చర్చలు జరిపారన్న విషయం లీక్ అవడం కారణంగానే వైసీపీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. యలమంచిలి బాధ్యతల నుంచి కన్నబాబును తప్పించినప్పటికీ.. ఆయన నుంచి ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదు. అయితే వైసీపీ అధినాయకత్వం పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. దీనిని బట్టి ఆయన కూడా వైసీపీకి గుడ్‌బై చెప్పే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇలా ఒక్కొక్కరుగా పార్టీ వీడుతున్నప్పటికీ.. అధినాయకత్వం జిల్లాపై దృష్టి పెట్టకపోవడం పట్ల ఆ పార్టీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి.

# విశాఖలో 2 రోజుల పాటు టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ పండుగ

**- పోస్టర్ ను విడుదల చేసిన గంటా, వంశీ**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** మధురవాడ ఏసీఏ – వీడీసీఏ స్టేడియంలో ఈనెల 29, మార్చి 1 వ తేదీల్లో టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోటీలు నిర్వహించనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. హోటల్ మేఘాలయలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సౌత్ ఎమ్మెల్యే సీహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్ తో కలిసి క్రికెట్ పోటీల వివరాలను ఆయన వెల్లడించారు. టాలీవుడ్ నటులు, టీవీ నటులతో రెండేసి టీంలు.. పోలీసులు, బ్యూరోక్రాట్లు, రాజకీయ నాయకులతో ఒక్కో టీం చొప్పున మొత్తం 7 టీంల నుంచి 110 సెలబ్రిటీలు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ మ్యాచ్ ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద పిల్లల చదువు, సీఎం సహాయ నిధి, దాతృత్వ కార్యక్రమాలకు వినియోగిస్తారని పేర్కొన్నారు. విశాఖను అంతర్జాతీయ స్పోర్ట్స్ హబ్ గా ప్రభుత్వం తీర్చిదిద్దుతోందన్నారు. కొమ్మాదిలో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, దివ్యాంగుల ప్రత్యేక స్టేడియం అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బీసీసీఐ సహకారంతో మధురవాడ క్రికెట్ స్టేడియంలో వసతులు ఎంతగానో మెరుగుపరిచారని.. వన్డే, టీ20, ఐపీఎల్ మ్యాచ్ ల కేటాయింపులో విశాఖకు ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రెండు రోజుల పాటు అలరించనున్న సెలబ్రిటీ లీగ్ ను వీక్షించే అవకాశాన్ని విశాఖ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. భోగాపురం ఎయిర్ పోర్టు కార్యకలాపాలు మొదలైన తర్వాత విశాఖ శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, 7 మాస్టర్ ప్లాన్ కనెక్టింగ్ రోడ్లు ఈ ఏడాది జూన్ లోపు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. సెలబ్రిటీ లీగ్ నిర్వాహకుడు రాంబాబు మాట్లాడుతూ క్రికెట్ పోటీల నిర్వహణలో వెన్నంటి ఉండి నడిపిస్తున్న ఎమ్మెల్యే గంటా సూచనతో ఉచిత ప్రవేశం కల్పించాలని నిర్ణయించామని తెలియజేశారు. ఐపీఎల్ తరహాలో సెలబ్రిటీ మ్యాచ్ లను డిజైన్ చేశామన్నారు. టాలీవుడ్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్ పోస్టర్ ను ఈ సందర్భంగా విడుదల చేశారు. వ్యాపారవేత్తలు కంకటాల మల్లిక్, పైడా కృష్ణప్రసాద్, కాశీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ పవిత్ర ఆస్తుల రక్షణేనా ప్రధాన కర్తవ్యం


**– ఈఓ జె.వెంకటరావు – క్షేత్ర అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించిన జె. వెంకటరావు సోమవారం సింహాచలం కొండపై మీడియా మిత్రులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన దేవస్థానం అభివృద్ధి భక్తుల సౌకర్యాలపై తన కార్యాచరణను వివరించారు. లయానికి వచ్చే ప్రతి భక్తుడు ఎంతో ప్రశాంతంగా, సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునేలా ఏర్పాట్లు చేయడమే తన మొదటి ప్రాధాన్యత అని ఈఓ స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం మెరుగైన మార్పులు తీసుకువస్తామని తెలిపారు. “భగవంతుడు – భక్తుడు” అనే పవిత్ర అనుబంధాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని, ఆలయ పవిత్రతను కాపాడటం అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు. అలాగే దేవస్థానానికి చెందిన భూములు ఇతర ఆస్తులను పరిరక్షించడం తన ప్రధాన బాధ్యత కర్తవ్యంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సింహాచల పుణ్యక్షేత్ర అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, దేవస్థానం తీసుకునే ప్రతి ప్రజాహిత నిర్ణయాన్ని భక్తులకు చేరవేయడంలో సహకరించాలని కోరారు. క్షేత్ర అభివృద్ధిపై మీడియా ఇచ్చే సానుకూల సూచనలను ఎల్లప్పుడూ పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొండపై తాగునీరు, పారిశుధ్యం మరియు ఇతర మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకుండా చర్యలు చేపడతామని వివరించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు పి.ఆర్.ఓ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# భారత రాష్ట్రపతి నేడు విశాఖకు రాక





**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐ.ఎఫ్.ఆర్.) కార్యక్రమాలలో పాల్గొనుటకు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము 17 వ తేది సాయంత్రం 4:40 గంటలకు వాయు మార్గం ద్వారా విశాఖపట్నం నేవల్ ఎయిర్ స్టేషన్ డేగాకు చేరుకుంటారు. రాష్ట్రపతికి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, నావల్ అధికారులు స్వాగతం పలుకుతారు. అనంతరం నేవల్ బేస్ కి చేరుకొని బ్యాంక్విట్ విందులో పాల్గొని రాత్రి బస చేస్తారు. 18వ తేదీ ఉదయం 10 గంటలకు ఐఎఫ్ఆర్ కార్యక్రమం లో పాల్గొని రాష్ట్రపతి ప్రసంగిస్తారు. తదుపరి అక్కడ నుండి నేవల్ బేస్ చేరుకుంటారు. మధ్యాహ్నం విశాఖ నుండి బయలుదేరి ఢిల్లీ పయనమవుతారు.

**– రేపు ముఖ్యమంత్రి విశాఖపట్నం రాక**

భారత నౌకాదళం విశాఖపట్నం కేంద్రం గా నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ (ఐ. ఎఫ్. ఆర్.) కార్యక్రమంలో పాల్గొనుటకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 18వ తేదీన ఉదయం 8.00 గంటలకు విజయవాడలో బయలుదేరి వాయుమార్గం ద్వారా 9. 20 గంటలకు విశాఖపట్నం ఐఎన్ఎస్ డేగా విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుండి నేవల్ జెట్టికి చేరుకొని భారత రాష్ట్రపతికి స్వాగత కార్యక్రమం అనంతరం ఐ.ఎఫ్.ఆర్.లో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం గం.1:20 నిమిషాలకు విశాఖపట్నం ఐ. ఎన్. ఎస్. డేగా నుంచి బయలుదేరి వాయుమార్గం ద్వారా ఉండవల్లి లో గల నివాసానికి చేరుకుంటారు.

# శివరాత్రి తీరంలో భద్రతా విజయవంతం

– లక్షలాది భక్తులకు సురక్షిత పుణ్యస్నానాలు

– తీరప్రాంతాల్లో స్వయంగా పర్యటించిన నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి

(విశాఖ క్రైం :మేజర్ న్యూస్)





మహా శివరాత్రి సందర్భంగా పుణ్యస్నానాల కోసం విశాఖ తీరప్రాంతాలకు భారీగా తరలివచ్చిన భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నగర పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి స్వయంగా తీరప్రాంతాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. నగరంలోని ప్రముఖ తీరప్రాంతాలైన ఆర్కే బీచ్, అప్పికొండ బీచ్తో పాటు ఇతర సముద్ర తీర ప్రాంతాలు, ప్రధాన దేవాలయాల వద్ద విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో సిబ్బందిని మోహరించారు. సముద్రతీర ప్రాంతాల్లో నిరంతర గస్తీ నిర్వహిస్తూ భక్తులు సురక్షితంగా పుణ్యస్నానాలు చేయేలా చర్యలు చేపట్టారు. లోతైన ప్రాంతాలకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేస్తూ శబ్ద ప్రకటనల ద్వారా అప్రమత్తం చేశారు. సముద్ర అలలలో సంభవించే ఆకస్మిక మార్పులను గమనిస్తూ ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించారు. అన్ని ప్రధాన తీరప్రాంతాల్లో గగన పర్యవేక్షణ ద్వారా పరిస్థితిని గమనిస్తూ, ఎక్కడైనా రద్దీ పెరిగినచో వెంటనే అదనపు సిబ్బందిని పంపించి నియంత్రణలో ఉంచారు. సముద్రంలో ప్రమాదకరంగా లోపలికి వెళ్లిన పలువురు భక్తులను ఈతగాళ్ల సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన తాత్కాలిక పోలీసు కేంద్రాల ద్వారా ప్రజలకు మార్గదర్శకత్వం అందించారు. జనసంద్రంలో చిన్నారులు తప్పిపోకుండా అధునాతన గుర్తింపు విధానం ద్వారా పలువురు చిన్నారులను వారి తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించారు. మహా శివరాత్రి వేడుకలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసినట్లు పోలీసు కమిషనర్ తెలిపారు. ప్రజలు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సముద్ర స్నానాలకు పోటెత్తిన భక్తులు

⇨ సాగర నగర తీరాన శివనామ స్మరణ ⇨ భారీగా తరలివచ్చిన భక్తులు ⇨ భక్తులకు మెరుగైన ఏర్పాట్లు చేసిన జీవీఎంసీ ⇨ ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా మెరైన్ పోలీసుల గస్తీ ⇨ గజ ఈతగాళ్ల పహారాలో సముద్రస్నానాలు ⇨ భక్తులకు ప్రత్యేక బస్సు సర్వీసులు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి జాగారం చేసిన వారంతా సోమవారం తెల్లవారుజామున సముద్ర స్నానానికి తరలివచ్చారు. నగరంలోని ఆర్కే బీచ్‌కు సోమవారం ఉదయం భక్తులు పోటెత్తారు. మధ్యాహ్నానికి వేలాది మంది సముద్ర స్నానాలు చేశారు. మహా శివరాత్రి సందర్భంగా ఆర్కే బీచ్, కోస్తా తీర ప్రాంతాల్లో భక్తులు తెల్లవారుజాము నుంచే సముద్ర స్నానాలు ఆచరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివనామస్మరణతో సాగర తీరాలు మార్మోగుతుండగా, వేలాది మంది భక్తులు పవిత్ర స్నానాలు చేసి, సమీపంలోని శివాలయాలను దర్శించుకున్నారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యాటక రాజధాని విశాఖ నగరం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. నగరంలోని ప్రధాన శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే "ఓం నమః శివాయ" అనే పంచాక్షరీ మంత్రంతో విశాఖ వీధులు మారుమోగిపోయాయి. ఆర్కే బీచ్ నుంచి మాధవధార వరకు, మద్దిలపాలెం నుంచి సీతమ్మధార వరకు ప్రతి ఆలయం భక్తుల కోలాహలంతో, విద్యుత్ దీపాల అలంకరణలతో దేదీప్యమానంగా వెలిగిపోయింది. ఈ ఏడాది విశాఖ ఆర్కే బీచ్ వద్ద ఏర్పాటు చేసిన కోటి లింగాల శివలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విశాఖలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాత్రి జాగారం చేసినవారంతా తెల్లవారుజామున సముద్ర స్నానానికి తరలివచ్చారు. నగరంలోని ఆర్కే బీచ్‌కు లక్షలాది భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచి అధిక సంఖ్యలో ఇతర ప్రాంతాలను సైతం భక్తులు వచ్చి స్నానాలు ఆచరించారు. స్నానాలు చేసిన అనంతరం సాగర తీరంలో ఇసుకను శివయ్యగా మలిచి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏట విశాఖ సాగర తీరానికి వచ్చి శివరాత్రి స్నానం చేయడం ఆనవాయితీ అని నగరవాసులు అంటున్నారు. ఇతర జిల్లా నుంచి సైతం విశాఖ సాగర తీరానికి వచ్చి స్నానాలు చేయడం జరిగింది. సముద్ర స్నానానికి విశాఖ రావడం చిన్నతనం నుంచి అలవాటుగా మారిందని మరి కొందరు అంటున్నారు. స్నానాలు అనంతరం కొంతమంది ఇసుకను శివయ్యగా మార్చి పూజలు చేస్తే మరి కొంత మంది విశాఖ ఆర్కే బీచ్ లో ఏర్పాటుచేసిన భారీ శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆర్కే బీచ్ , సాగర్ నగర్ ,



రుషికొండ బీచ్ , తొట్ల కొండ బీచ్ , భీమిలి బీచ్ వద్ద ఉదయం నుంచి భక్తులు స్నానాలు ఆచరించారు. ఆర్కే బీచ్ , రుషికొండ బీచ్ , భీమిలి బీచ్ వద్ద స్నానం ఆచరించిన మహిళా భక్తులకు దుస్తుల మార్చుకునేందుకు ప్రత్యేక రూములు ఏర్పాటు చేశారు. ఒక ఆర్కే బీచ్ లోనే లక్షకు పైగా భక్తులు వచ్చినట్లు అధికారులు అంచనాలు వేస్తున్నారు. తెల్లవారుజాము నుంచి భక్తులకు సముద్రంలో మునిగిపోకుండా మెరైన్ పోలీసులు, గజ ఈతగాళ్లు గస్తి కాశారు. లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఈత కొట్టకూడదంటూ హెచ్చరికలు జారీ చేశారు. విశాఖ సాగర తీరం లక్షలాది భక్తులతో శివనామస్మరంతో మారుమ్రోగిపోయింది. స్నానాలు చేసిన ప్రతి ఒక్క భక్తులను వెంటనే ఇంటికి వెళ్లే విధంగా పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేశారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. శివరాత్రి మహాదినాన్ని పురస్కరించుకొని సముద్ర స్నానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు వెళ్లే భక్తుల కోసం భారీ స్థాయిలో రవాణా ఏర్పాట్లు చేశారు అధికారులు. ఫిబ్రవరి 14వ తేదీ అర్ధరాత్రి నుంచి 15వ తేదీ సాయంత్రం వరకు భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రయాణికులు సురక్షితంగా, సౌకర్యవంతంగా గమ్యస్థానాలకు చేరుకునేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. గాజువాక, కుర్మన్నపాలెం, అగనంపూడి ప్రాంతాల నుంచి అప్పికొండకు మొత్తం 94 ప్రత్యేక బస్సులు నడపగా, తగరపువలస, భీమిలి, ఆరిలోవ కాలనీ, రవీంద్ర నగర్, పెందుర్తి, కొత్తవలస, సింహాచలం, గాజువాక, కుర్మన్నపాలెం ప్రాంతాల నుంచి ఆర్.కె. బీచ్‌కు 110 బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. భక్తులు ఎక్కువగా వెళ్లే మార్గాలను గుర్తించి ముందుగానే షెడ్యూల్ సిద్ధం చేశారు. దీంతో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్టిసి అధికారులు కూడా మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం జరిగింది.

# పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు భయపడాల్సినవి కావు

– మెడికవర్ హాస్పిటల్స్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డా. అశోక్



**ఆరిలోవ, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** కొంతమంది పిల్లలు పుట్టుకతోనే గుండె లోపాలతో జన్మిస్తారు. అయితే ఇది భయపడాల్సిన విషయం కాదని, సరైన సమయంలో గుర్తించి చికిత్స అందిస్తే ఆ పిల్లలు కూడా ఇతర పిల్లల మాదిరిగానే ఆరోగ్యంగా, ఆనందంగా జీవించగలరని మెడికవర్ హాస్పిటల్స్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డా. అశోక్ తెలిపారు. 'కాన్జెనిటల్ హార్ట్ డిసీజ్ అవగాహన వారం' సందర్భంగా ఆయన ఈ విషయాలు వెల్లడించారు. భారతదేశంలో ప్రతి వెయ్యి మంది శిశువుల్లో సుమారు 8 నుంచి 12 మంది పుట్టుకతోనే గుండె సమస్యలతో జన్మిస్తున్నారని ఆయన చెప్పారు. దాదాపు ప్రతి 100 మందిలో ఒకరికి ఈ సమస్య ఉండే అవకాశం ఉందన్నారు. వీరిలో కొంతమందికి పుట్టిన వెంటనే లేదా మొదటి కొన్ని వారాల్లోనే చికిత్స అవసరం అవుతుందని తెలిపారు. కానీ చాలామంది తల్లిదండ్రులు లక్షణాలుపిల్లలలో కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని డా. అశోక్ సూచించారు. సుమారు 500 మంది సకాలంలో చికిత్స పొందిన పిల్లలు స్కూల్‌కు వెళ్లి, చదువులు చదువుకుంటూ, ఇతర పిల్లల మాదిరిగానే చురుకుగా జీవిస్తున్నా "తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటే పిల్లల జీవితాలు సురక్షితంగా ఉంటాయి. చిన్న లక్షణాలనూ నిర్లక్ష్యం చేయకండి. సరైన సమయంలో చికిత్స అందితే చిన్న గుండెలు కూడా పెద్ద ఆశలతో భవిష్యత్తు వైపు ముందుకు సాగుతాయి," అని డా. అశోక్ అన్నారు.

# స్మశానానికి దారికోసం వినూత్ననిరసన



**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** స్మశానానికి దారి కల్పించాలంటూ వెంకోజిపాలెం వాసులు సోమవారం వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. తాత ముత్తాతల నుంచి వస్తున్న స్మశానానికి దారి లేకపోవడం బాధాకరంగా ఉందని వాపోయారు. స్మశానానికి దారి లేకపోవడం వల్ల మృతదేహాన్ని రోడ్డుపైనే అంత్యక్రియలు నిర్వహించినట్టు కార్యక్రమాన్ని చేసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. శ్రీ సీతారామ సేవా సంఘం, గ్రామ సేవా సంఘం ప్రజలు ఎన్నో ఏళ్లుగా పోరాడిన , ఎన్ని ప్రభుత్వాలు మారిన దారికి మోక్షం కల్పించక పోవడం తో, గ్రామస్తులు తమ సొంత నిధులను ఉపయోగించి, సీ సి రోడ్డును నిర్మించుకున్నారు. అయితే దారి విషయం కోర్టులో ఉందని, రోడ్డు నిర్మాణం చేయకూడదని దేవస్థానం అధికారులు గ్రామస్తులపై విరుచుకుపడి రోడ్డు వేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని బెదిరించడంతో గ్రామస్తులంతా ఏకమై తమ స్మశానానికి దారిని కల్పించాలని కోరుతూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని మహిళలు, యువకులు , పెద్దలు అందరూ కలిసి స్మశాన వాటిక వద్ద వంటా-వార్పు కార్యక్రమాన్ని చేపట్టి స్మశాన దారిని అడ్డుకుంటున్న వారిని శవం కింద ఏర్పాటు చేసి, దానికి దహన సంస్కారాలు నిర్వహించి తమ ఆందోళన వ్యక్తం చేశారు.




## చేపల చెరువులకు అనుమతులు తప్పనిసరి

**– జిల్లా మత్స్యశాఖ అధికారిణి విజయ**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** చేపల చెరువులను నిర్వహిస్తున్న ప్రతి రైతులకు తప్పనిసరిగా మత్స్యశాఖ అనుమతులు ఉండాలి, అనుమతులు లేని చేపల చెరువుల ఆక్వా రైతులు పై ఆంధ్రప్రదేశ్ ఆక్వాకల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చట్టం 2020 ప్రకారం శాఖా పరమైన చర్యలు తప్పవని జిల్లా మత్స్యశాఖ అధికారిణి విజయ అన్నారు. సోమవారం ఆమె మండలంలోని దేవరాపల్లి, రైవాడ, వేచలం, మారేపల్లి, తిమిరాం మొదలగు గ్రామాలలో పర్యటించి, చేపల చెరువు నిర్వహిస్తున్న రైతులకు 15 రోజుల్లోగా లైసెన్స్ కు అప్లై చేసుకోవాలని తెలిపారు. లేనియెడల అనుమతి లేకుండా నిర్వహిస్తున్న చేపల చెరువులకు శాఖా పరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట ఎఫ్డిఓ శృతి, విఎఫ్ఏ రజాక్ ఉన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయల 555 జయంతి కార్యక్రమం

**– కాపు సంఘం నాయకులు ఘనంగా నివాళులర్పించారు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** శ్రీకృష్ణదేవరాయల వారి 555వ, జయంతి సందర్భంగా రాజకోడూరు శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా సంఘం సభ్యులకు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆర్థిక భరోసా కల్పించిన శ్రీకృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ అనంతరం విశాఖపట్నం గాజువాక దక్షిణ విభాగం గాజువాక శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ వద్ద గాజువాక శ్రీ కృష్ణదేవరాయ కన్వెన్షన్ మరియు సంఘం అడాక్ కమిటీ సీనియర్ నాయకులు గుడివాడ అమ్మన్న ,గుడివాడ అప్పల రమణమూర్తి, కర్రి నాగేశ్వరరావు, గంధం వెంకట్రావు, గడసాల అప్పారావు, కరణం రెడ్డి నర్సింగరావు ,ఈశ్వరరావు, వెంకట్రావు, సుబ్బారావు, కృష్ణమూర్తి ,నరసింహారావు, అప్పారావు, పుల్లయ్య నాయుడు తదితరుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కృష్ణదేవరాయలవారి 555వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు ఈ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి విశాఖపట్నం దక్షిణ విభాగంలో ఉన్న కాపు సంఘాల నాయకులు, కుల పెద్దలు అందరూ విచ్చేసి కృష్ణదేవరాయుల వారికి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణదేవరాయ సంక్షేమ భరోసా కేంద్రాల చైర్మన్ బలిరెడ్డి అప్పారావు, వ్యవస్థాపకులు కర్రి వెంకటరమణ, మాట్లాడుతూ కృష్ణదేవరాయలు రాజ్యాన్ని పాలించిన సమయంలో వజ్ర వైడూర్యాలను రోడ్లపై రాసులుగా పోసి అమ్మిన చరిత్ర, ఓటమిఎరుగని ధీరుడు, దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాషను ప్రపంచానికి చాటి చెప్పిన చక్రవర్తి, అటువంటి మహారాజు జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిపించాలని అందుకు తగిన ఉత్తర్వులు ఈ అసెంబ్లీ సమావేశాల్లో జారీచేయాలని ముఖ్యమంత్రి ని ,ఉప ముఖ్యమంత్రి ని ఈ సందర్భంగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో గాజువాక దక్షిణ విభాగం కాపు సంఘం అడాక్ కమిటీ సీనియర్ నాయకులు, సంఘ సభ్యులు, కుల పెద్దలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జీడి పిక్కలకు మద్దతు ధర ప్రకటించాలి

**– ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి – వాలాబులో గిరిజనులు ఆందోళన**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** కేజీ జీడీ పిక్కలకు ప్రభుత్వ మద్దతు ధర 200 రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాలు ద్వారా కోనుగోలు చేయాలని, దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం దేవరాపల్లి మండలం వాలాబు పంచాయతీలో గిరిజనులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. గిరిజన రైతులకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి బి.టి దొర పాల్గొని మాట్లాడారు. జీడి పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వరి, చెరకు, పత్తి తదితర పంటలకు మద్దతు ధర ప్రకటిస్తుందని కాని జీడి పంటకు మాత్రం ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించక పోవడం అన్యాయమన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో జీడీ మద్దతు ధర మార్కెట్ సౌకర్యం కోసం చర్చించాలని కోరారు. జీడీ పంటకు నిలకడగా ధర ఉండక పోవడంతో జీడిపిక్కల పంట సమయంలో వ్యాపారులు రైతులకు ధర తగ్గించి రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. వ్యాపారుల చేతికి జీడి పిక్కలు చేరిన తరువాత ఆమాంతంగా జీడి పప్పు ధర పెరుగు పోతుందని అన్నాడు.రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రాక నష్ట పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు జీడి పిక్కల ధర ప్రభుత్వం శాస్త్రీయంగ నిర్ణయించి అమలు చేయక పోవడంతో వ్యాపారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి జీడి పిక్కలకు గిట్టుబాటు ధర, మార్కెట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సూకూరి రామాక్రిష్ణ, మామిడి రవికుమార్, తమార్ల కొండబాబు, సూకూరి నూకరాజు, ఎస్. సింహాచలం తమార్ల బుజ్జిబాబు, ఇరట దేముడు తదితరులు పాల్గొన్నారు.

# దళిత రైతుల దీక్షలకు సంఘీభావం

**– పంచదార్లలో 14వ రోజుకు చేరిన ఆందోళన – దీక్షల్లో పాల్గొన్న సిపిఎం, ప్రజాసంఘాల నేతలు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** తమ సమస్యల పరిష్కారానికి రాంబిల్లి మండలం, పంచదార్ల గ్రామంలో దళిత రైతుల నిరసన దీక్షలు, ఆదివారం 14వ రోజున కొనసాగాయి. దీక్షా శిబిరానిన ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రి అప్పారావు, కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కాండ్రేగుల రామ సదాశివరావు, జనవిజ్ఞాన వేదిక నాయకుడు బొడ్డేడ రామకుమార్, సిపిఎం జిల్లా నాయకులు ఆర్ రాము, సీనియర్ నాయకులు కొన్నమ నాయకుడు, సిఐటియు నాయకులు జి దేవినాయుడు, కే. సోమ నాయుడు, సిహెచ్ రామకృష్ణ తదితరులు సందర్శించారు. దళిత రైతుల ఆందోళనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పారావు మాట్లాడుతూ, రైతు కన్నీరు పెట్టిన ఏ రాజ్యమూ, ఎక్కడా బాగుపడిన దాఖలాలు ..చరిత్రలోనే లేవన్నారు. ఎకరం భూమిని రూపాయి కంటే తక్కువ ధరకు కార్పొరేట్లకు భూపందేరం చేస్తున్న ప్రభుత్వం, ఇక్కడ దళిత రైతులకు దశాబ్దాల క్రితం ఇచ్చిన భూమిని దౌర్జన్యంగా లాక్కోవాలను కోవడం దుర్మార్గమన్నారు.. ప్రభుత్వం తమ నిర్ణయాలు వెంటనే మార్చుకోవాలని డిమాండ్ చేశారు. దళిత రైతులకు న్యాయం జరిగేంత వరకు వారిపోరాటానికి తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# స్నేహితుని జ్ఞాపకార్థం - మెగా రక్తదాన శిబిరం




**మునగపాక, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక సంతబయల రామాలయం ఆవరణలో ఆదివారం శరగడం కుమార్ జ్ఞాపకార్థం మిత్రులందరు కలిసి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం, మండల స్థాయి చెడుగుడు పోటీలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అతిథులుగా జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్, సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు,మండల వైసీపీ అధికార ప్రతినిధి ఆడారి కాశి బాబు లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహితుని అకాల మరణం, మిత్రులకు తీరనిలోటని, ఆయన పేరుట సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, అందులోనూ సుమారు 60 మంది రక్తదానం చేయడం విశేషమని, చాలామంది ఆక్సిడెంట్లు గురై, సమయానికి రక్తం లేక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి సమయంలో మీరిచ్చే బ్లడ్ క్యాంపు మరొకరికి ప్రాణదానం అవుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో విల్లూరి నాయుడు, విల్లూరి సోము నాయుడు, కాండ్రేగుల మణికంఠ,ఆడారి శ్రీకాంత్, సరగడం జగన్, కర్రీ మోహన్ సాయి, జూనియర్ హైటెక్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు




## పారిశుధ్య నిర్వహణ మెరుగుదలకు చర్యలు

**– నగర పాలక సంస్థ కమిషనర్ బాలస్వామి**




**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో పారి శుధ్య నిర్వహణ మెరుగుదలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ బి.బాలస్వామి అన్నారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా సోమ వారం వివిధ ప్రాంతాల్లో ఆబ్బూ పర్యటనలు చేశారు. ప్రత్యేకించి పారిశు ధ్య నిర్వహణను పరిశీలించారు. పలుచోట్ల అపరిశుభ్రత పరిస్థితు లను గమనించి ఆయా ప్రాంతాల్లో దుకాణదారులను మందలించారు. ఇక నుండి ఈ ఒక్కరూ రోడ్లపై చెత్తలు వేయరాదన్నారు. టిఫిన్ దుకాణ పరిసరాల్లో ఆకులు, చెత్తలు ఉండడాన్ని గుర్తించి సదరు దుకాణదారుణ్ణి చైతన్యపరిచారు. మన నగరాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య పర్యవేక్షకులు ఉండాల్సిందేనని ఆదేశించారు. అనంతరం అన్న క్యాంటీన్‌కు వెళ్లి అక్కడ పరిస్థితులను గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## వైభవంగా గౌరమ్మ పేటలో శివ పార్వతులకళ్యాణం



**లక్క వరపు కోట ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్) :** మండలంలోని రెల్లి గౌరమ్మ పేట గ్రామం లో సోమవారం మహా శివ రాత్రి ఉత్సవాలలో భాగంగా శివ పార్వతుల కళ్యానోత్సవం కనుల పండుగలా నిర్వహించడం జరిగింది అధివారం రాత్రి నుంచి మహాశివునికి అభిషేకాలు పూజలు వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు ఈ అలాగే మా మహా మాయ మేనేజింగ్ డైరెక్టర్ అగర్వాల్ ఇతర కంపెనీ ప్రతి నిధులు పాల్గొన్నారు సోమవారం ఆలయం ప్రాంగణం లో భారీ అన్న సమారాధన కార్యక్రమం మాజీ సర్పంచ్ అప్పన్న దొర అలాగే అతని కుమారుడు సుజాత నగర్ సూరబీ ఆర్థో పెడిషన్ హాస్పిటల్ డాక్టర్ రాము ఆర్థిక సహాయం తో నిర్వహించడం జరిగింది ఈ పూజా కార్యక్రమంలో టీడీపీ పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కోళ్ల అప్పల బుచ్చి రాంప్రసాద్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### అబాకస్ పరీక్షలో శ్రీ లక్ష్మీ గణపతి పాఠశాల విద్యార్థిని ప్రతిభ



**విజయనగరం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడలో ఇటీవల రాష్ట్ర స్థాయి అబాకస్ పరీక్ష పోటీలు నిర్వ హించగా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 200 పాఠ శాలల నుండి 950 మంది విద్యా ర్థులు పాల్గొన్నారు. వీరిలో విజయ నగరం పట్టణం కే.ఎల్.పురంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఇంగ్లీషు మీడియం పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎస్.కుశాంత్ రాష్ట్ర స్థాయి అబాకస్ సీనియర్ లెవెల్ కేటగిరీలో 3వ స్థానం సాధించారని స్కూలు ప్రిన్సిపాల్ జి.పద్మజరాజు తెలిపారు.

# రామతీర్థంలో రెండో రోజు కొనసాగిన భక్తుల రద్దీ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం శివరాత్రి ఉత్సవాలకు రెండో రోజు సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. ఆదివారం రాత్రింతా జాగరణ చేసి రామకోనేరులో స్నానం ఆచరించి సోమవారం రామస్వామిని దర్శించుకున్నారు. అలాగే సదాశివస్వామి, బోడికొండపై కోదండరాముడ్ని దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో కొంత సమయం గొర్లిపేట జంక్షన్ నుంచి సీతారామునిపేట జంక్షన్ వరకూ ట్రాఫిక్ స్తంభించింది. అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని ట్రాఫిక్ నియంత్రణ చేశారు.

**ఫలించిన వ్యూహం :** రామస్వామి దేవస్థానం చుట్టూ ఉన్న షాపులను తొలగించడంతో భక్తులకు అసౌకర్యం కలగకుండా దర్శినాలు జరిగాయి. సిఐ జి రామకృష్ణ ట్రాఫిక్ నియంత్రణ నేపథ్యంలో వాహనాలు మళ్లించడం ట్రాఫిక్ రద్దీ తగ్గి భక్తులకు అసౌకర్యం ఏర్పడకుండా సాఫీగా రామస్వామిని దర్శించుకున్నారు. సోమవారం కొత్తపేట పాఠశాల, సత్యనారాయణ స్వామి దేవాలయంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## ఘనంగా కంటకాపల్లి ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



**కొత్తవలస ఫిబ్రవరి 15 (మేజర్ న్యూస్) :** మండలంలోని కంటకాపల్లి గ్రామంలో అభయ ఆంజనేయ స్వామి తీర్థ మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ మదిన లక్ష్మి రమణ దంపతులు ఆంజనేయ స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించి. నిమ్మకాయలు పూలుతో అలంకరించిన దండలను స్వామివారికి మెడలో వేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో బహు సుందరంగా అలంకరించారు ఆలయ పురోహితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఉండాలని స్వామివారి కరుణాకటాక్షం ప్రజలందరిపై ఉండాలని వారిని ఆశీర్వదించారు. ఈ తీర్థ మహోత్సవం గ్రామ పెద్దలు ప్రజలు సహాయ సహకారాలతో ప్రతి ఏడాది మార్చి 15వ తారీఖున తీర్థ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మదిన లక్ష్మి రమణ దంపతులు జనం తెలిపారు. మధ్యాహ్నం గ్రామ ప్రజలందరూ గ్రామం నుండి బయలుదేరి మందు గుండు సామాగ్రి కాల్చుకుంటూ తీన్మార్ డప్పులు భాజా భజంత్రీలతో ఊరేగింపుగా స్వామి వారి ఆలయానికి చేరుకుని పసుపు కుంకుమలు సమర్పించి మొక్కలను తీర్చుకు న్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణంలో గ్రామ పెద్దలు ప్రజలు సహాయ సహకారాలతో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా కల్వర్టు నిర్మాణం? ప్రమాదం అంచుల్లో ప్రయాణం




**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో కోమటిపల్లి నుండి దత్తిరాజేరు వెళ్లే రహదారిలో గొబ్యాం జంక్షన్ వద్ద కల్వర్టు నిర్మాణ పనులను అసంపూర్తిగా నిలిపివేశారు. దీంతో పలువురు వాహన చోదకులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. గత ఆరు నెలల క్రితం సార్వగడ్డ ఛానల్ ద్వారా నీటి ఉధృతి కారణంగా రోడ్డు కోతకు గురవ్వడంతో వాహన రాకపోకలక ఇబ్బంది ఏర్పడింది. ఈ నేపథ్యంలో మంత్రిగారి చొరవుతో తక్షణమే నిధులు మంజూర య్యేలా చర్యలు చేపట్టి నిర్మాణ పనులు పూర్తయ్యేలా అధికారులకు ఆదేశిం చారు. ఈ నేపథ్యంలో గుత్తేదారు కల్వర్టు నిర్మాణపనులు చేపట్టిన ప్పటికీ అసంపూర్తిగా నిలిచిపోవడం జరిగింది. అంతేకాకుండా కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు సరి కదా, రాత్రి వేళల్లో ప్రమాదాల నివారణకు రేడియం స్టిక్కర్లు కూడా ఏర్పాటు చేయకపోవడం గుత్తేదారు నిర్లక్ష్యం, అధికారులు పర్యవేక్షణ అధికారుల పర్యవేక్షణ కొరవడినట్లు కళ్ళకు కనిపి స్తుంది. ఈ రోడ్డు మీదుగా కోమటిపల్లి కూడలి నుండి గర్భాం, మెరకముడిదాం, గరివిడి, చీపురుపల్లి, రాకపోకలు కు గాను అధిక సంఖ్యలో వాహన చోధకులు ప్రయాణిస్తుంటారు. అసంపూర్తి నిర్మాణంతో రాత్రి వేళల్లో ఎప్పుడు ఎ టువంటి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## బొత్సపై చేసిన అనుచిత వ్యాఖ్యలు : కిరాక్ ఆర్‌పికి పొరుపురెడ్డి అరుణాదేవి హెచ్చరిక



**మెంటాడ, మేజర్ న్యూస్, ఫిబ్రవరి16 :** మెంటాడ మండలం కుంటినవలసలో రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి పోరిపిరెడ్డి ఆరుణాదేవి,సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. శాసనమండలి సమావేశం లో బొత్స సత్యనారాయణ పై మాట్లాడిన అనుచత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సంబంధం లేని వ్యక్తులు జబర్దస్త్ స్కిట్ లు చేసుకునే వ్యక్తులు వ్యంగ్యంగా మాట్లాడం సరికాదని అన్నారు. జిల్లాలో మహిళల మనోభావాలు దెబ్బతినేలా కిరాక్ ఆర్పి మాట్లాడం సరికాదని మండిపడ్డారు. దీనిపై ఆయన క్షమాపణలు చెప్పకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

# విశాఖ బీచ్ లో నేవీ విన్యాసాలు



# సాగు భూములకు హక్కు పత్రాలను కల్పించాలి

## ఉప తాసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందించిన బొర్రవానిపాలెం హరిజనులు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** గత రెండు దశాబ్దాలుగా కొండ పోరంబోకు భూములను సాగు చేసుకుంటున్న తమకు భూమి హక్కు పత్రాలను కల్పించడం లేదంటూ మండలంలోని కుమిలి పంచాయతీ బొర్ర వాని పాలెం గ్రామానికి హరిజనలు తాసిల్దార్ కార్యాలయానికి తమ గోడును వెల్లబోసుకునేందుకు సోమవారం విచ్చేశారు. మండలంలోని రెల్లివలస సర్వే నంబరు 1 లో 34 ఎకరాలు, కుమిలి సర్వే నెంబరు 48, 49 లో పది ఎకరాలు రెండు దశాబ్దాలుగా కొండ పోరంబోకు భూములను సాగు చేసుకుంటున్న విషయాన్ని హరిజన బాధ్యత కుటుంబాలు ఉప తాసిల్దార్ సంజీవ్ కుమార్ ముందు తమ గోడును వెల్లబోసుకున్నారు.. ప్రభుత్వ కొండం పోరంబోకు భూములలో 2007 నుంచి సాగు చేసుకుంటూ పోడు వ్యవసాయం చేసుకుంటున్న తమ భూములకు రిలువలసి కు చెందిన వారు కొందరు కావాలని తాము చేసుకుంటున్న ఆ సాగు కొన్నేసారని, కానీ ఆ భూములకు సాగు పత్రాలను అందజేస్తే ఈ సమస్య ఉండేది కాదంటూ ఒక తాసిల్దార్ సంజీవ్ కుమార్ వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమకు ఒక సెంటు భూము కూడా లేదని, దశాబ్దాలుగా సాగు చేసుకున్న ఆ పోడు భూమి మీద ఆధారపడి ఉన్నామని, ఆ భూములను తమకు సాగు పత్రాలను అందజేయాలంటూ ఉపతాసిల్దార్ ముందు బాధిత కుటుంబాలు డిమాండ్ వ్యక్తం చేశారు. భూములు సాగు చేసుకున్న తమ ప్రాంతాలను గతంలో పనిచేసిన రెవిన్యూ అధికారి సిబ్బంది పరిశీలించడం కూడా జరిగిందని, తాము న్యాయబద్ధంగా సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలను కల్పించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు ఉపదాసిల్దార్ సంజీవ్ కుమార్ ను కోరారు. దీనితో ఉప తాసిల్దార్ సంజీవ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవమని తేలితే న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఉపతాసిల్దార్ సంజీవ్ కుమార్ హామీ ఇవ్వడంతో బాధితు కుటుంబాలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# రామతీర్థం శివరాత్రి జాతరలో ఆశీల్ల పేరిట భారీ దోపీడీ



- పంచాయతీ అధికారుల ఆదేశాలు భేఖాతర్
- షాపుకి రూ.3 వేల వరకూ వసూళ్లు
- లబోదిబోమన్న చిరు వ్యాపారులు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం శివరాత్రి జాతరలో కాంట్రాక్టర్ అశీళ్ల పేరిట భారీ దోపీడీకి తెరతీశాడు. జాతరలో ఏర్పాటు చేసిన షాపులకు రూ.3 వేలు వరకూ వసూళ్లు చేశారు. పొట్టకూడు కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చి జాతరలో షాపులు ఏర్పాటు చేసిన వారి నుంచి ముక్కుపిండి ఆశీళ్లు వసూలు చేయడంతో వారు లబోదిబోమన్నారు. జాతరలో 15,16 తేదిలలో షాపులు ఏర్పాటుకు పంచాయతీ అధికారులు ఆశీలు వేలం పాట వేశారు. రామతీర్థం గ్రామానికి చెందిన పొన్నాడ చంద్రశేఖర్ రూ.1.47 లక్షలకు షాపుల వేలం పాట పాడుకున్నారు. అయితే షాపుల కేటగిరీ స్థాయిని బట్టి రూ.300 నుంచి రూ.2వేలు వరకూ వసూలు చేయాలని నిబంధన విధించారు. అయితే సదరు పాటదారుడు పంచాయతీ అధికారుల నిబంధనలు అతిక్రమించి కొన్ని షాపుల యజమానులు నుంచి రూ.3 వేలు వరకూ వసూలు చేశారు. తాము కట్టలేమని షాపు యజమానులు అన్నా బలవంతపు వసూళ్లకు పాల్పడ్డాడు. జాతరలో సుమారు 2 వేలు షాపులు ఏర్పాటు చేశారు. ఈ షాపులు నుంచి ఎంత మొత్తం వసూళ్లకు పాల్పడ్డాడో అవగతమవుతోంది. ఈ షాపుల ఆశీలు బలవంతపు వసూళ్లపై గత ఏడాది పంచాయతీ, పోలీసు అధికారుల దృష్టికి సదరు వ్యాపారులు తీసుకెళ్లారు. ఇటీవల శివరాత్రి జాతర సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే లోకం మాధవి దృష్టికి ఈవిషయాన్ని ప్రస్తావించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే దీనిపై దృష్టి సారించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ఈనెల 13న రామతీర్థం విచ్చేసిన డీపీఓ మల్లికార్జునరావు కార్యదర్శి శ్రీదేవి, వేలంపాటదారుడుతో సమావేశమయ్యారు. జాతరలో ఎర్పాటు చేయనున్న షాపుల యజమానుల నుంచి నిర్దేశించిన మొత్తం కన్నా అధికంగా వసూలు చేసినా, వ్యాపారులను ఇబ్బంది పెట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇవేవి పట్టించుకోకుండా సదరు కాంట్రాక్టర్ బలవంతపు వసూళ్లుకు పాల్పడ్డారు. పొట్టకూడు కోసం జాతరలో షాపులు ఏర్పాటు చేసుకుందామని సుదూర ప్రాంతాల నుంచి రామతీర్థం విచ్చేశారు. వ్యయప్రయాసలకు ఓర్చుకుని మూడు రోజులు పాటు శ్రమించి పైసో పరకో వెనకేసుకుందామని శ్రమిస్తారు. వారి శ్రమను ఆశీళ్ల పేరిట కాంట్రాక్టర్ దోచేశాడు. దీంతో లాభాలు మాట పక్కన పెడితే పెట్టుబడి మొత్తం ఆశీలు కట్టడానికి వచ్చిందని చిరు వ్యాపారులు కన్నీటి పర్యవంతమయ్యారు. సదరు కాంట్రాక్టర్ పై పంచాయతీ అధికారులు ఏమేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూద్దాం.

# బొత్సను అంటే సహించేది లేదు : వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు



**చీపురుపల్లి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ :** రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణను ఇష్టానుసారంగా విమర్శలు చేస్తే సహించేది లేదని వైసీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. తూర్పు కాపుల నుండి ఎదిగిన కొద్దిమంది నాయకుల్లో బొత్సా ఒకరు. తన రాజకీయ ప్రయాణంలో ఎందరికో మేలు చేసి, మరెందరికో రాజకీయంగా సామాజికంగా అండగా నిలబడ్డ వ్యక్తి, విజయనగరం జిల్లా లో చీపురుపల్లి నియోజకవర్గం అభివృద్ధి లో బొత్స ది చెరగని ముద్ర అని ఎవరిని వ్యక్తిగతంగా బొత్స ఎప్పుడు మాట్లాడలేదని అటు వంటి నాయకుడుని అవుహేళన చేస్తూ పిచ్చి కుక్కల్లాగ ఎవరిని పడితే వారిని ఇష్టం వచ్చినట్టు అవమాన పరిస్తే చూస్తూ ఊరుకోమని వలిరెడ్డి శ్రీనివాసనాయుడు హెచ్చరించారు. శాసనమండలి ప్రతి పక్ష నాయకుడు గా కూటమి ప్రభుత్వాన్ని శాసనమండలి లో ప్రశ్నిస్తూ సూపర్ సిక్స్ పథకాలు లో భర్త లు చనిపోయిన వితంతువులకి పెన్షన్ మీద, 60 సవత్సరాలు దాటి అర్హత వున్నా పెన్షన్ ఇవ్వని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నలతో ఇరకాటంలో పెడుతున్న బొత్స సత్యనారాయణ లాంటి సీనియర్ నాయకులను, ముఖ్యంగా తూర్పుకాపు సామాజిక వర్గానికి చెందిన వారిని రాజకీయంగా ఎదుర్కోలేక అతను అడిగిన ప్రశ్నలకు శాసనమండలిలో సమాధానం చెప్పలేక చంద్రబాబు నాయుడు, లోకేష్ ఇలాంటి దిగజారుడు చౌకబారు రాజకీయాలు చేస్తూ పోట్టకూటికోసం స్కిట్లు వేసుకుంటూ బ్రతికే ఇలాంటి చిల్లర సన్నాసులు, పనికిమాలిన వెధవల చేత, పిచ్చి కుక్కలచేత బొత్స లాంటి వెంకబడిన తరుగతులకు చెందిన నాయకులను అవమానాపరుస్తూ,టార్గెట్ చేయిస్తూ, హేళన చేయిస్తున్నది ఎవరు? రాష్ట్రంలో "కాపు నాయకుడు" అంటే మరో పేరు గుర్తు ఉండకూడదనే కుట్రపూరితంగా, ముఖ్యంగా యువతలో పలుచన అయ్యేలా దాడులు చేయిస్తున్నది ఎవరి ఆదేశాలతో చేస్తున్నారో వారికి ఒక్కటే మాట చెప్తున్నాం మర్యాదగా బొత్సకి క్షమాపణ చెప్పి ఇలాంటివి భవిష్యత్‌లో జరగకుండా అడ్డుకోకపోతే చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌కి పతనం తప్పదు అని హెచ్చరిస్తున్నామన్నారు.

# కదులుదాం ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం

- భూ సేకరణ పేరుతో రైతుల భూములను కొల్లగొట్టొద్దు
- ఈనెల 18న జిల్లాలో మహా సదస్సు ఏర్పాటు
- సిఐటియు జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ పిలుపు



**భోగాపురం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** భోగాపురం మండలంలో ప్రభుత్వం ఐటీ పార్కుల పేరుమీద 4వేల ఎకరాల భూమిని రైతులనుండి తీసుకొని రైతులను అనాథలను చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, ఈ నేపద్యంలో రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో సంబంధిత గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ప్రభుత్వ భూసేకరణకు వ్యతిరేకంగా ఈ నెల 18వ తేదీన విజయనగరం ఎన్జీవోహోంలో జరగబోయే సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఆయా గ్రామాలను పర్యటించి రైతులతో సమీక్షించారు. ఈ ప్రయత్నంలో భాగంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి.సూర్యనారాయణ కొంతమంది రైతులను కలిసి సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మాజీ జెడ్పిటిసి సభ్యులు పడాల శ్రీనివాస్, మంజేరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ పిటిసి పిడుగు రాంబాబు, నందిగాం సర్పంచ్ మురళీమోహన్ ను సిఐటియు జిల్లా కార్యదర్శి బి. సూర్యనారాయణ కలిసి కరపత్రం ఇచ్చి సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

# ప్రకృతి సేద్యం స్ఫూర్తి ప్రదాత అస్తమయం

## ఏవో కొల్లి తిరుపతిరావు మృతితో మండలంలో విషాదఛాయలు





**పాచిపెంట, ఫిబ్రవరి16, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ సేద్యం స్ఫూర్తి ప్రదాత కొల్లి తిరుపతిరావు గుండెపోటుతో హఠాన్మరణం చెందడంతో మండల అధికారులతోపాటు రైతన్నలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. సెలవు దినాలలో కూడా రైతులుకు సూచనలిస్తూ, నిద్రిస్తూకూడా పచ్చని పైరుల కోసం పరితపించే వ్యక్తిత్వం ఉన్న ఆయన మరణం పాచిపెంట మండలానికే కాదు యావత్ వ్యవసాయ శాఖకు తీరని లోటు అని పలువురు




రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది వ్యవసాయా అధికారులు మండలంలో పనిచేసినప్పటికీ తిరపతిరావుకు రైతులతో ఉన్న అనుబంధం ఎనలేనిది. మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు చక్కటి సమాధానాలు చెబుతూ, వారు అందించే సూచనలను కూడాతూచా తప్పకుండా పాటిస్తూ ప్రజాప్రతినిధుల మన్నలను పొందిన గొప్ప అధికారి ఆయన. పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న అధికారిగా మండలంలో చెరగని ముద్ర వేసుకున్నారు. తోటి అధికారులతో స్నేహ సంబంధాలు ఏర్పాటు చేసుకుని దిగువ స్థాయి సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా పనులను చేయించిన మంచి అధికారిగా ఉత్తమ అవార్డులను అందుకున్నారు. పనిచేసిన దిగివస్తాయి సిబ్బందికి ఉత్తమ అవార్డుల కోసం సిఫార్సులు చేసి సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేసే విధంగా తీర్చిదిద్దిన వ్యక్తిత్వం ఉన్న గొప్ప అధికారిగా సిబ్బంది గుండెలలో చెరగని ముద్ర వేసుకున్నారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరితో నేర్పుగా మాట్లాడి వ్యక్తిత్వం ఉన్న అధికారి అస్తమయం కావడం మండల ప్రజలకు తీరని లోటుగా భావిస్తున్నారు. ఎన్నటికీ మరువలేని రైతన్న సేవకుడని ప్రజాప్రతినిధులు సైతం తీవ్ర విచారం వ్యక్తం చేసి నివాళులర్పిస్తున్నారు. నిద్రిస్తూ కూడా పచ్చపచ్చని పైరులు కోసం పరితపించే వ్యక్తిత్వం అధికారిగా పేరు తెచ్చుకున్నారు.

## డి వార్మింగ్ డే కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి

**– వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం నిర్వహించ నున్న డి వార్మింగ్ డే కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ తెలిపారు. ఈమేరకు మండల కేంద్రం లోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. పిల్లల్లో నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించడం జరుగుతుందన్నారు.జాతీయ నులి పురుగులు నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామ న్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వ యంతో డి వార్మింగ్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నామని వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్ చెప్పారు.ముఖ్యంగా సంవ త్సరము నుండి 19 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలు,విద్యార్థు లకు ఈనెల 17వ తేదీన అంగ న్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగు తుందన్నారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్ర పొడిచేసి నీటిలో కలిపి ఇవ్వాలన్నారు.రెండు నుండి మూడు సంవత్సరాల పిల్లలకి పూర్తి మాత్ర పొడిచేసి నీటిలో కలిపి ఇవ్వాల్సి ఉందన్నారు మూడు సంవత్సరాల నుండి 19 సంవత్స రాల వరకు పూర్తి మాత్ర బాగా నమలాలన్నారు.పిల్లల్లో నులిపు రుగుల వల్ల రక్తహీనత పోషకాల లోపం ఆకలి మందగించడం కడుపు నొప్పి వాంతులు వికారము విరోచ నాలు బరువు తగ్గడం వంటి సమ స్యలు ప్రభలతాయన్నారు. అదేవిధంగా చేతులు పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరుగు తోందని వైద్యాధికారి డాక్టర్ తిరుమలప్రసాద్ వెల్లడించారు.

## ఆల్బెండజోల్ టాబ్లెట్ తప్పనిసరిగా వేయాలి – పీవో పవార్ స్వప్నిల్

**సీతంపేట, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** డి వార్మింగ్ డే సందర్భంగా మంగళవారం అన్ని స్కూల్స్, అంగన్వాడి సెంటర్లలో 01–19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు ఆల్బెండ జోల్ మాత్రలను తప్పని సరిగా వేయాలని ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1– 19 వయస్సు ఉన్నటువంటి వారికి పౌష్టిక ఆహారం మరియు రక్తహీనత నియంత్రణ కొరకు మధ్యాహ్నం బోజనము తరువాత టాబ్లెట్స్ వేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసినదిగా పీవో ప్రకటనలో కోరారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలి

**మారుతీ దివ్యంగుల సేవ సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు**

**భోగాపురం గాంధీ విగ్రహం వద్ద నిరసనలు**





**భోగాపురం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** ప్రముఖ సినీ నటుడు, రాజకీయ దురందుడు, ఆంధ్ర రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని మారుతి దివ్యాంగుల సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రాంశెట్టి చిన్నారావు అన్నారు. సోమవారం భోగాపురం మేజర్ పంచాయతీ గాంధీ విగ్రహం ఆవరణలో ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తూ, తమ డిమాండ్ ప్రభుత్వం దృష్టికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ హాజరై వారికీ సంఘీభావం తెలియజేసారు. మాజీ జడ్పిటిసి సభ్యులు పడాల శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు వరుపుల గిరి, తదితర నాయకులు ప్రముఖులు వీరికి సంఘీభావం తెలియజేశారు.

# రోడ్లు విస్తరణపై డెంకాడ రైతులు ఆందోళన

**– న్యాయం చేయాలని కోరుతూ బంగార్రాజును ఆశ్రయించిన రైతులు – న్యాయబద్ధమైన పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ**



**భోగాపురం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** డెంకాడ మండలంలో వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్ 2021– 41లో ప్రతిపాదించిన విధానాన్ని బట్టి చూస్తే రైతులకు సంబంధించి భూములు దాదాపుగా కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆ మండలానికి చెందిన రైతులు పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విషయాన్ని ప్రస్తావిస్తూ ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజుని కలిసి వినతిపత్రం అందజేశారు. విజయనగరం నుండి నాతవలస వయా డెంకాడ రోడ్డు విస్తరణ ప్రతిపాదనపై డెంకాడ మండల ప్రజలు తమ అభ్యంతరాలను ఆయన ముందు వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ వల్ల భూములు కోల్పోయే పరిస్థితి, నివాసాలపై ప్రభావం, రైతుల జీవనాధారంపై పడే భారం వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బంగార్రాజు ప్రజల సమస్యలను సమగ్రంగా పరిశీలించి, న్యాయబద్ధమైన పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాహణ కార్యదర్శి పాణిరాజు, జిన్నా, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 17 చలో విజయవాడకు మేము సైతం అంటున్న ఉపాధ్యాయులు

**దారులన్నీ విజయవాడ వైపే -రాష్ట్ర నలుమూలలు నుండి కధులుతున్న ఉపాధ్యాయులు**




**బొబ్బిలి, ఫిబ్రవరి 16: మేజర్ న్యూస్ :** ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లు ప్రజల్లో భాగమే.. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా మనకు ఒకటే.. ప్రభుత్వ పాలసీలు ప్రజల్లోకి తీసుకెళ్లడమే మన బాధ్యత. అటువంటి ప్రభుత్వాలు మన సమస్యలు పట్ల నిర్లక్ష్యం చేస్తుంటే మనకు ఉండే ఏకైక మార్గం పోరాటమే, ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదు, నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కేటాయింపులు అరకొరే. 2023 జూలై నాటి నుండి అమలు కావలసిన పిఆర్సీ,ఇంతవరకు కమీషన్ చైర్మన్ నియమించకపోవడం, ఐ ఆర్ ప్రకటించకపోవడం, పెండింగ్ 4 డిఏలుపై ప్రకటన చేయకపోవడం, సీపీఎస్ రద్దుపై స్పష్టతనివ్వకపోవడం, 2004 ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఓపిఎస్ అమలు చేయకపోవడం. హెల్త్ కార్డులు,మెడికల్ బిల్లులు సమస్యలు పరిష్కారంపై స్పష్టతనివ్వకపోవడం మరియు ఉద్యోగ,ఉపాధ్యాయులు, పెన్షనర్లు వేలకోట్ల రూపాయలు బకాయిలపై బడ్జెట్ క్యాటగింపులు చేయపోవడంపై ఉద్యోగ, ఉపాధ్యాయ,పెన్షనర్లు తీవ్రమైన నిరాశకు లోనయ్యారు. ఉద్యోగ,ఉపాధ్యాయ మిత్రులారా "పాతతరం నాయకులు" సాధించి పెట్టిన ప్రయోజనాలును అనుభవిస్తున్నాం, వాటిలో ఒక్కొక్కటిని పోగొట్టుకుంటున్నాం.. అయినా మనలో చలనము లేకపోతే ఎవరిని నిందించాలి..? మనలో ఐక్యత ఏమైనట్లు..?? మన పోరాట పఠిమ ఏమైనట్లు..??? ఉన్న హక్కులు పోగొట్టుకుంటామా, వాటిని కాపాడుకుంటూనే మన సమస్యలను పరిష్కరించుకుంటామా తేల్చుకోవాల్సింది మనమే. మనకోసం యుటీఏఫ్ పోరాట బాట చూపింది. రాష్ట్రంలోని అందరు ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ మంత్రులకు సమస్యలను పరిష్కరించండని ప్రాతినిధ్యం చేసాము. గౌరవ ముఖ్యమంత్రికి లక్ష పోస్టు కార్డులను పంపించాము. బడ్జెట్ కేటాయింపులు లేనందున ఫిబ్రవరి 17న గాందీయ మార్గంలో చలో విజయవాడకు ఏపీ యూటిఎఫ్ పిలుపునిచ్చింది. ఈ పోరాటంను విజయవంతం చేయవలసిన బాధ్యత మనందరిపై ఉన్నది. ఉపాధ్యాయలారా రండి..! కధలిరండి..!! కదం తొక్కుతూ రండి..!!! ఎర్ర దండులో ఐక్యమై, భలమైన ఐక్య ఉద్యమాన్ని నిర్మిద్దాం.గొంతెత్తి మన సమస్యలను పరిష్కరించుకుందాం.. పోరాడితే పోయేదేమీ లేదు మన సమస్యలు పరిష్కారము తప్ప.. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపు నిచ్చింది.

# రాజాం శ్రీ.శ్రీ.శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు







**తెర్లాం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ :** ఈ నెల 22 23 24 తేదీలలో రాజాం శ్రీ శ్రీ శ్రీ పోలిపల్లి.పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు అతి వైభవంగా జరుగునని ఎస్.వి.అర్.నాటక కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి ఆర్నె పల్లి వెంకట నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పోలిపల్లి పైడితల్లి అమ్మవారి 100వ జాతర మహోత్సవాలు అంగ రంగ వైభవంగా జరిపించెందుకు గౌరవ ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్ వారి సౌజన్యం ఎండోమెంట్ వారి సహకారం కొండంపే ట గ్రామ ప్రజలు యువత సారథ్యం వెరసి అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించేందుకు కమిటీ వారు అన్ని రకాల ఏర్పాట్లు సమకూర్చినట్టు ఆయన తెలిపారు. ఈ నెల 22 వ తేదీన ఆదివారం బృంద నృత్య పోటీలు అనంతరం 9 గంటలకు హైదరాబాద్ వారి సినీ సింగర్ ధనుంజయ శ్రీ లత వారి సిని సంగీత విభావరి 23న ఈ టివిలో ప్రసారం అవుతున్న జబర్దస్త్ టి.వి.కళాకారులు హైపవర్ ఆది రైజింగ్ రాజు దొరబాబు శాంతి స్వరూప్ యాంకర్ సౌమ్యరావుల కాంబినేషన్ తో హాస్య వల్ల రీ 24 న ప్రముఖ జానపద కళాకారుడు రెలారే.. రెలరే సింగర్ డాన్సర్ జానకిరాం వారి ట్రూప్ చే జానపదాలు కడు రమణీయంగా ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే బాణాసంచా రంగు రంగుల తారా జువ్వల ఆకర్షణీయమైన మందుగుండు కాల్చి వేత ఉంటాయని ఆయన తెలిపారు. అలాగే 22 నుంచి కొండంపేట గ్రామ ప్రజలు యువత సారథ్యం తో అన్న సమారాధన కార్య క్రమం ఉంటుందని ఆయన వెల్లడించారు. అందుకు రాజాం పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఈ 100వ జాతర మహోత్సవాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## పద్మనాభస్వామి కళ్యాణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**పద్మనాభం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** అనంత పద్మనాభ స్వామి వారి వార్షిక తిరు కళ్యాణోత్సవాల పోస్టర్‌ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈనెల 27 వ తేదీ రాత్రి 8 గంటలకు కళ్యాణోత్సవం, మార్చి 1 వ తేదీ సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీఎల్ఎన్ రాజు తెలిపారు. మార్చి 2వ తేదీ రాత్రి 9 గంటలకు రథోత్సవం ఉంటుం దని, మార్చి4 వ తేదీ రాత్రి 8 గంటలకు జరిగే పుష్పయాగంతో ఉత్సవాలు పూర్తవుతాయని వివరించారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం టీడీపీ అధ్యక్షుడు కోరాడ రమణ, పార్టీ నేతలు కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, కంటుబోతు ఎర్రినాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– రాష్ట్ర అభివృద్ధికి దిశ నిర్దేశం చేసే విజన్ డాక్యుమెంట్ – ఎంపీపీ ఉరిటి రామారావు, అక్కేన మధు, అంబటి రాంబాబులు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని...అదే విధంగా ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తుందని మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పల వెలమ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు,రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)లు అన్నారు.మండల పరిధిలోని ఖడ్గవలస జంక్షన్ లో సోమవారం స్థానిక విలేకరులతో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,రాష్ట్ర కొప్పల కార్పొ రేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన రావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటి నాయుడు(రాంబాబు)లు మాట్లా డారు.రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షే మమే లక్ష్యంగా బడ్జెట్ రూపకల్పన చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ ప్రధాన లక్ష్యంగా 2026-2027 ఆర్థిక సంవత్సరానికి 3,32,205 కోట్ల రూపాయలతో ప్రవేశపెట్టిన బడ్జెట్, అభివృద్ధి సంక్షేమానికి బలమైన పునాది వేస్తుందన్నారు.శాసన సభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ను ప్రవేశ పెట్టడం ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూర దృష్టి ,సమగ్ర అభివృద్ధి,విజన్ కు ప్రతీకగా నిలి చిందన్నారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పదములో ముందుకు నడిపించేలా అన్ని రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ బడ్జెట్ ను సమతుల్యంగా రూపొం దించారన్నారు.రాష్ట్ర భవిష్యత్కు స్పష్టమైన దశను, దిశను చూపే విధంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అను గుణంగా రూపొందించిన ఈబడ్జెట్ ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు కు పునాది వేస్తుందన్నారు.బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం వంటి కీలక రంగాలను బలోపేతం చేసేలా నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. విజన్--2047 లక్ష్యం గా ముందుకు వెళుతూ,అన్ని రంగా ల్లో గణనీయమైన అభివృద్ధి జరి గేలా, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ఈబడ్జెట్ రూపొందించారని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధు సూదనరావు, రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు పేర్కొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహణ



**పార్వతీపురం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఆదేశాల మేరకు, పార్వతీపురం అదనపు ఎస్పీ ఎం.వెంకటేశ్వర రావు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు.

కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం, ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించు కోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవా లైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 11 ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీతో పాటుగా డిసిఆర్బీ ఎస్సై రమేష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంతోషపురం పంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు

**– గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి రాంబాబు వెల్లడి – నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సంతోష పురం గ్రామపంచాయతీ అభివృద్ధికి కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి తారు మరియు సిమెంట్ రహదారులు తోపాటు పక్కా కాలువల నిర్మాణము నిమి త్తం పెద్ద ఎత్తున మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరు చేయ డం జరిగిందని గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు) పేర్కొన్నారు.

మండల పరిధి లోని సంతోషపురం గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి రాంబాబు సంతో షపురం గ్రామ పంచాయతీకి మంజూరు అయిన పనుల వివరా లను స్థానిక విలేకరులకు తెలియ జేశారు. సంతోషపురం గ్రామ ఆర్ అండ్ బి రహదారి నుంచి తోటపల్లి గ్రామ సమీపంలోని సామిల్లు వరకు, అదే విధముగా సంతోషపురం గ్రామ సచివాలయం నుంచి పిట్టలమెట్ట గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణం నిమిత్తం దాదాపు 3 కోట్ల రూపాయ లను మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి లో భాగంగా పలు వీధులలో సిమెం ట్ రహదారులు నిర్మాణముకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మంజూరు చేయడం జరిగిందన్నారు. వేణుగో పాలస్వామి గుడి నుంచి జి చిట్టమ్మ లు ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం నిమిత్తం 3 లక్షల రూపాయలు, వేణుగోపాలస్వామి గుడి నుంచి నాగావళి నది వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం 3లక్షల రూపాయలు, మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి మంత్రబుడ్డి శ్రీనువాసరావు ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం 3 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పి సీతయ్య ఇంటి నుంచి పి సింహాచలం ఇంటి వరకు సిమెంట్ రహదారి నిర్మాణం నిమిత్తం నాలుగు లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయన్నారు. పాత సంతోషపురం గ్రామంలో పెద్ద ఎత్తున పక్కా కాలు వలు మరియు సిమెంట్ రహదారు ల నిర్మాణం 14 లక్షల 70 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని సర్పంచ్ అంబటి రాంబాబు తెలిపారు.ఇదే పంచాయతీ పరిధిలోని పిట్టలమెట్ట గ్రామంలో సిమెంట్ రహదారితో పాటు పక్కా కాలువల నిర్మాణం నిమిత్తం 6 లక్షల పదివేల రూపా యలు మంజూరు అయ్యాయన్నారు. తారు రోడ్డు నిర్మాణముతో పాటు ఆయా వీధులలో సిమెంట్ రహదారుల నిర్మాణం నిమిత్తం నిధులు మంజూరు చేయాలని కోరిన మీదట కురుపాం నియోజ కవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు రాష్ట్ర ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు)తో పాటు గ్రామ పంచాయతీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తోటపల్లిలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం



**గరుగుబిల్లి ,ఫిబ్రవరి16, మేజర్ న్యూస్ :** మండల పరిధి లోని తోట పల్లి గ్రామంలోని శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం లో మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విగ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనం, మండల మండపారాధనలు, కంకణధారణ, తదితర పూజా కార్యక్రమాలు జరి గాయి.అనంతరం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శివ పార్వతుల కళ్యాణ మహోత్సవము ను ఆలయ ప్రధాన అర్చకులు తిమిటి శ్రీకాంత్ చతుర్వేది ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తోటపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవాల కన్నయ్య, సింహాచ లమమ్మ దంపతు లతో పాటు వీరి కుమారులు ఆవాల ప్రసాద్ దంప తులు, ఆవాల రామకృష్ణ దంపతులు శివ పార్వతుల కళ్యాణమును జరిపించుకున్నారు.అదే విధంగా కళ్యాణంలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో రాత్రి పలు సంస్కృతి కార్యక్రమాలను నిర్వహించారు. శివరాత్రి సందర్భంగా భక్తులు జాగరణ చేయడం జరిగిందని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి ఆలయ కార్యదర్శి తిమిటి ప్రతిభావిరాజిత తెలిపారు.మహా శివరాత్రి సందర్భంగా భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# గ్రంథాలయ పన్ను బకాయిలు చెల్లించాలని ఎంపిడిఓకు వినతి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక గ్రంథాలయాభివృద్ధికి రావాల్సిన పన్ను బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మండల ప్రజాపరిషత్ అధికారి ఎం.వి. రంగారావుకు ఇంచార్జి గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు వినతి పత్రం సమర్పించారు. గ్రామాల్లో సెక్రెటరీలు వసూలు చేస్తున్న ఇంటి పన్నుల్లో గ్రంథాలయ సెస్ కలిపి ఉన్నప్పటికీ, చాలా ఏళ్లుగా ఆ నిధులు గ్రంథాలయ సంస్థకు చలానా రూపంలో జమ కావడం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ నిధులు వస్తేనే విద్యార్థులకు అవసరమైన కొత్త పుస్తకాలు, ఫర్నిచర్ కొనుగోలు చేయడం సాధ్యమవుతుందని తెలిపారు. నగర పంచాయతీ నుండి కూడా 8 లక్షల రూపాయలకు పైగా బకాయిలు రావాల్సి ఉందని, దీనివల్ల పాఠకులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించలేకపోతున్నామని గణేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఏవో కొల్లి తిరుపతిరావు అకాల మరణం

**– మంచి మనిషికి మరణం లేదు**

**– సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ సూర్యనారాయణ**



**పాచిపెంట, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** పాచిపెంట మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు గుండుపోటుతో సోమ వారం మరణించారు. ఆయన లేని లోటు వ్యవసాయ రంగానికి తీరని లోటని మండల రైతాంగం కన్నీరు మున్నీరవుతున్నారు. ఆయన మిగతా వ్యవసాయ శాఖ అధికార, సిబ్బందికి ఆదర్శప్రాయుడు, నిత్య కృషీవలుడు, రైతన్నల సేవలో పరితపించిపోయే నేల తల్లి ముద్దుబిడ్డ అటువంటి మంచి మనిషికి మరణం లేదని సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖీ సూర్యనారాయణ, పాంచాలి సర్పంచ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి యుగంధర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీ నరసింగరావు,తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. గొప్ప వ్యక్తిత్వం గలవారని కొనియాడారు. ఆయన మృతి పట్ల మిగతా శాఖల అధికారులు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు పలువురు ఆయన మృతికి నివాళు లర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పాచిపెంట ఎంపీడీవో బివిజే పాత్రో భగవంతుణ్ణి కోరారు. ఆయన మృతికి మండల రైతాంగం మూగబోయింది.

# పుణ్యగిరికి పోటెత్తిన జనం



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరొందిన పుణ్యగిరి ఉమా కోటి లింగేశ్వర స్వామి శైవ క్షేత్రం జనసంద్రంగా మారింది. మహాశివరాత్రి సందర్భముగా జాగారాలు చేసిన భక్తులు ఆదివారం రాత్రి 12 గంటల తరువాత లింగోద్భవ సమయంలో పుణ్యగిరి పుట్టు దార వద్ద స్నానమాచరించి ఉమాకోటి లింగేశ్వర స్వామిని దర్శించుకునేందుకు రావటం, సోమవారం శివుని రోజు కావడనికి తోడు శ్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పుణ్యగిరి గిరిశిఖర ప్రాంతమంతా జనసంద్రంగా మారి భక్తులతో కిక్కిరిసింది. దీంతో టికెట్ కౌంటర్, గొడుగుల ధార, కోటిలింగాల రేవు, త్రినాధ గుహల వద్ద భక్తులను ఆపి ఆపి పంపించారు. పుణ్యగిరి రెండు రోజుల జాతర నిర్వహణను పోలీసులు, ఆర్టీసీ, పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా విజయవంతం చేశాయి. కొండ దిగువున భక్తులు టమటపు ఎద్దు తో సింహాద్రి అప్పన్న గరిడి నిర్వహించి భజనలు చేశారు.

# అందుబాటులోకి రైలు ఓవర్ బ్రిడ్జ్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** వీఎంఆర్డీఏ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఎన్ఏడీ ఫ్లైఓవర్ ప్రాజెక్టు లో అంతర్భాగమైన రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం అన్నివిధాలా పూర్తి చేసి ఈరోజు విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీ పి వి జి ఆర్ నాయుడు, వీఎంఆర్డీఏ ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్, శాసన మండలి సభ్యులు ప్రభుత్వ విప్ వేపాడ చిరంజీవి రావు, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖ పశ్చిమ శాసన సభ్యులు గణబాబు మాట్లాడుతూ విశాఖపట్నానికి ముఖద్వారం అయినటువంటి ఎన్ఏడీ జంక్షన్లో 2017కు ముందు వరకు ట్రాఫిక్ సమస్యలు తక్కువగా ఉండేవి. కాలక్రమేణా వాహనాల సంఖ్య పెరగడం, ఇతర కారణాలతో ట్రాఫిక్ పెరగటం వలన సుమారు రూ 150 కోట్ల వీఎంఆర్డీఏ నిధులతో ఫ్లైఓవర్ నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని, ప్రస్తుతం వీఎంఆర్డీఏ డైనమిక్ ఛైర్మన్ యువ ఐఏఐస్ అధికారి సారధ్యంలో ముందుకు సాగుతోందని అన్నారు. ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వీఎంఆర్డీఏ పరిధిలోని శాసనసభ నియోజకవర్గాల్లో రహదారులు, ఇతర మౌలికసదుపాయాల కల్పనలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని 2017 లో స్థానిక శాసనసభ్యులు గణబాబు తన దూరదృష్టితో ప్రతిపాదించిన ఎన్ఏడీ ఫ్లైఓవర్ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపి వారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం, అదేవిధంగా ఈరోజు ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉందని, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ కంపెనీల రాకతో రాబోయే రోజుల్లో విశాఖపట్నం రూపు రేఖలు అనూహ్యంగా మారబోతున్నాయన్నారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, మాట్లాడుతూ 2021 వ సంవత్సరంలో పనులు ప్రారంభించినప్పటికీ రైల్వే అనుమతులు రావటం ఆలస్యం వలన ప్రాజెక్ట్ ఆలస్యం జరిగిందని, నగర ప్రజలకు, అదేవిధంగా ఎయిర్పోర్ట్ కు రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఎటువంటి అవరోధములు లేకుండా సత్వరమే వారి గమ్యస్థానం చేరుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ రమేష్ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యదర్శి మురళీకృష్ణ , పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్ , మధుసూదన రావు , కార్యనిర్వహక ఇంజనీర్లు దుర్గా ప్రసాద్, రామరాజు, జనసేన నాయకురాలు ఎ.ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె బాట పట్టిన సహకార సంఘ ఉద్యోగులు

### – మండలంలో మూతపడ్డ పిఏసిఎస్ లు



దేవరాపల్లి, మేజర్ న్యూస్ : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఏసిఎస్)ల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సొసైటీ ఉద్యోగులు సోమవారం నుంచి సమ్మెబాట పట్టారు. గత 18 నెలలుగా ఎన్నోసార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్న ఫలితం దక్కకపోవడంతో సహకార ఉద్యోగులు ఆందోళనకు దిగారు. దీంతో మండలంలోని ఉన్న పిఏసిఎస్ లన్ని మూతపడ్డాయి. అనకాపల్లి జిల్లా కోపరేటివ్ సొసైటీ యూనియన్ అధ్యక్షుడు బొడ్డేటి లక్ష్మణరావు పిలుపు మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా దేవరాపల్లి పిఏసిఎస్ సీఈవో ఎన్. కనకారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని 23 జిల్లాల ఉద్యోగులు 13 రోజులు పాటు నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సహకార సంఘం ఉద్యోగులతో కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం చేపడతామన్నారు. రాష్ట్ర జేఏసీ నిర్ణయం మేరకు పోరాటాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. 36 జీవోను అమలు చేయాలని, 2019- 2024 పిఆర్ సి ఇవ్వాలని, లేనిపక్షంలో 50% తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలని, రెండు లక్షల గ్రాడ్ డ్యూటీ సీలింగ్ ఎత్తివేసి యాక్ట్ ప్రకారం గ్రాడ్యుటీ చెల్లించాలన్నారు. అలాగే 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, పదవి విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచాలని, సంఘాల లాభనష్టాలతో సంబంధం లేకుండా ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని, ఐదు లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని సహకార ఉద్యోగులు కోరుతున్నారు.ల

# రూ. 1.85 కోట్లతో పర్యాటక ప్రాంతాలు సుందరీకరణ



**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** విశాఖలో జరుగుతున్న అంతర్జాతీయ యుద్ధ నౌకల విన్యాసాలు/సమీక్ష కార్యక్రమంలో భాగంగా విఎంఆర్డిఎ పరిధిలో పలు పర్యాటక ప్రాంతాల్లో సుమారు 1.85 కోట్ల రూపాయలతో సుందరీకరణ పనులు చేపట్టామని వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ తెలిపారు. సోమవారం బీచ్ రోడ్ లోని కురుసుర సబ్ మెరైన్ మ్యూజియం, టియు142 యుద్ధ విమాన మ్యూజియం, యు హెచ్ 3హెచ్ హేలీ మ్యూజియం, కైలాసగిరి తదితర ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయిన సుందరీకరణ, అభివృద్ధి పనులను వీరిద్దరు పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖలో జరుగుతున్న ఐఎఫ్ఆర్ ను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయని, బీచ్ లో జరిగే విన్యాసాలు, కవాతు తదితర వాటిని వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో నగర వాసులు, పర్యాటకులు వస్తున్న తరుణంలో పర్యాటక ప్రాంతాలు మరింత ఆకర్షణీయంగా కనిపించేలా తీర్చిదిద్దామన్నారు. ఈ సందర్భంగా కైలాసగిరి పై అభివృద్ధి పనులు పరిశీలిస్తుండగా, ఇరాన్ దేశానికి చెందిన నావికాదళ అధికారులు, సిబ్బంది రావటంతో వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ వారికి సాదరంగా స్వాగతం పలికారు. వారిని గ్లాస్ బ్రిడ్జి వద్దకు తీసుకువెళ్లి, గ్లాస్ బ్రిడ్జి విశిష్ఠత ను వివరించారు. వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న పలు ముజియంల గురించి వివరించారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీఏ మ్యూజియాలను సమర్ధంగా నిర్వహిస్తున్న తీరు ప్రశంసనీయమని నావికాదళ సిబ్బంది కొనియాడారు. కార్యక్రమంలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, కార్యదర్శి మురళీ కృష్ణ, పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధులు చెక్కులు పంపిణీ



**రణస్థలం, ఫ్విబజురి 16, మేజర్ న్యూస్:** ఎచ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులు ఎన్ ఈ ఆర్ చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ రణస్థలం మండలం పైడిభీమవరం పంచాయతీ వరిసాం గ్రామానికి చెందిన సింకా సత్య ప్రసాద్ ఇద్దరు పిల్లలు అనారోగ్య కారణంగా హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేసుకుంటున్నారు. పైడి భీమవరం జనసేన పార్టీ నాయకులు శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి వడ్డాది శ్రీనివాసరావు కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ కుటుంబానికి చేయూతనివ్వాలని కోరిన వెంటనే 306323/- సోమవారం ఆ కుటుంబానికి అందించడం జరిగింది. ఎమ్మెల్యే ఎన్ఈఆర్ కి ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ బాండ్స్ ద్వారా రూ2,000 కోట్లు రైజ్ చేస్తుంది

### – యీల్డ్ పర్ ఆనమ్ గరిష్టంగా 9 శాతం వరకు ఆఫర్ చేస్తుంది

**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ లిమిటెడ్, భారతదేశంలోని ప్రముఖ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో (చీదీఖీజం) ఒకటి, సెక్యూర్డ్ రిడీమబుల్ నాన్-కన్వర్టిబుల్ డిబెంచర్స్ (చీజణం) పబ్లిక్ ఇష్యూ ప్రారంభాన్ని అనౌన్స్ చేసింది. ఈ పబ్లిక్ ఇష్యూ మంగళవారం, ఫిబ్రవరి 17, 2026 న ఓపెన్ అవుతుంది. ఇష్యూ సైజ్ ?500 కోట్లు కాగా, ఓవర్‌సబ్‌స్క్రిప్షన్‌ను రిటైన్ చేయడానికి ?1,500 కోట్ల వరకు గ్రీన్-షూ ఆప్షన్ ఉంది,దీంతో కలిపి టోటల్ అగ్రిగేట్ ఇష్యూ సైజ్ ?2,000 కోట్లకు చేరుతుంది. రైజ్ చేయబడిన ఫండ్స్ బిజినెస్ గ్రోత్ మరియు క్యాపిటల్ ఆగ్మెంటేషన్ కోసం యుటిలైజ్ చేయబడతాయి. ఈ చీజణం ఎఫెక్టివ్ యీల్డ్ పర్ అనమ్ గరిష్టంగా 9% వరకు ఆఫర్ చేస్తాయి, ఇన్వెస్ట్‌మెంట్ టెనర్స్ 24 నెలలు, 36 నెలలు మరియు 60 నెలలుగా ఉంటాయి. ఇన్వెస్టర్లు మల్టిపుల్ ఇంటరెస్ట్ పేమెంట్ ఆప్షన్స్ నుండి సెలెక్ట్ చేసుకోవచ్చు, అందులో మంత్లీ, యాన్యువల్ మరియు క్యుమ్యులేటివ్ (మ్యాచ్యూరిటీ సమయంలో) ఉన్నాయి.

## ఘనంగా సుషుమ్న మహాశివరాత్రి మహోత్సవం

### – సుషుమ్న క్రియా యోగ దీక్ష – మహా లింగ బిల్వార్చన – సుస్వర భక్తి సంగీత, నృత్య కార్యక్రమాలు – మహా లింగోద్భవ ధ్యాన కార్యక్రమం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక గురువులు ఆత్మానందమయి అమ్మ వారి దివ్య సన్నిధిలో సుషుమ్న మహా శివరాత్రి మహోత్సవం విశాఖపట్నంలోని గాదిరాజు ప్యాలెస్‌లో అత్యంత వైభవంగా మరియు ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించబడింది. ఈ మహోత్సవాన్ని దివ్య బాబాజీ సుషుమ్న క్రియా యోగ ఫౌండేషన్ వారు ఘనంగా నిర్వహించారు. దేశ విదేశాల నుండి భారీ సంఖ్యలో సాధకులు, భక్తులు హాజరై ఈ దివ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్మానందమయి అమ్మ సుషుమ్న క్రియా యోగ సాధనకు సంబంధించిన అనేక సూక్ష్మ తత్త్వాలను విశదీకరించారు. అనంతరం అనేక మంది సాధకులకు సుషుమ్న క్రియా యోగ దీక్షను ప్రసాదించారు. ఒత్తిడిని సమర్ధవంతంగా ఎదుర్కొనే శక్తిని, అంతర బలాన్ని, మానసిక ప్రశాంతతను ప్రసాదించే అత్యంత ప్రభావవంతమైన ఆధ్యాత్మిక సాధనగా సుషుమ్న క్రియా యోగ ధ్యానం గురించి విశేషంగా వివరించారు. ఈ మహోత్సవంలో ఒక విశేష ఘట్టంగా, ఆత్మానందమయి రచించిన "భోగ సిద్ధర్ మరియు మహావతార్ బాబాజీ సుషుమ్న క్రియా యోగ" గ్రంథావిష్కరణ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై తమ సాన్నిధ్యంతో వేడుకకు మరింత గౌరవాన్ని చేకూర్చారు. భక్తి, ఆనందం, ఆధ్యాత్మిక పరవశతల మధ్య కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. పవేశం అందరికీ ఉచితంగా ఉండగా, ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరికీ చేరవేయాలనే సంకల్పాన్ని ఈ మహోత్సవం మరొక్కసారి ప్రతిపాదించింది.

# జన్మ న్ గృహ బిల్లులు చెల్లించాలని ముట్టడి



దుంబ్రిగుడ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:- పి వి టి జి గిరిజనులకు మజురైన జన్మ న్ గృహ బిల్లులు,2.0 ద్వారా సర్వే చేసిన గృహ బిల్లులు చెల్లించాలని ,పెంచిన రూ లక్ష బిల్లు చెల్లించాలని డిమాండ్ చేస్తూ స్థానిక గిరిజన సంఘం ఆధ్వర్యాన సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ,తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు.అనంతరం డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ మాట్లాడుతూ పెంచిన పి ఎం జన్మన్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం. విచారకరమన్నారు.2.0 తో సర్వే చేసిన గృహాలకు కూడా వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం చెల్లించే బిల్లులు గృహ నిర్మాణంకు ఎటూ సరిపోవక పోవడంతో నిర్మాణ గృహాలన్నీ అసంపూర్తిగా మిగిలిపోతున్నాయన్నారు.దీంతో గృహ లబ్దిధారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ చెప్పారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి పెంచిన బిల్లుల్లు చెల్లించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన ఉధృతం. చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసంఘం నాయకులు పి సురేష్ కుమార్,మండల అధ్యక్షుడు పి సత్యనారాయణ,పి డొంబు, పి వి టి జి గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వర్చువల్ సమావేశంలో జిల్లా కలెక్టర్

**శ్రీకాకుళం,ఫిబ్రవరి,16 మేజర్ న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బిల్ గేట్స్ తో విజయవాడ నుండి జిల్లా కలెక్టర్లతో వర్చువల్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర విజన్-2047 నాటికి సాధించబోయే లక్ష్యాలను, తదితర అంశాలపై వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యా, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడారు. విజయవాడ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, రాష్ట్ర మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరం నుండి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్




పాల్గొనగా, జిల్లా అధికారులు డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వేణుగోపాల్, సిపిఓ లక్ష్మీ ప్రసన్న, డిపిఓ కె. భారతి సౌజన్య, డిప్యూటీ కలెక్టర్ లావణ్య, డిఎస్ఓ సూర్య ప్రకాష్, ఎపిఎంఐపి డిడి శ్రీనివాసరావు, మత్స్య శాఖ డిడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్వోలకు పని ఒత్తిడి తగ్గించాలి



పలాస, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ : వీఆర్వోలకు ఉన్నతాధికారుల నుంచి పని ఒత్తిడి తగ్గించాలని వీఆర్వోల సంఘం ప్రధాన కార్యదర్శి కే శ్రావణ్ కుమార్కోరారు.వీఆర్వోలకు సమయపాలన పాటించే విధంగా చూడాలని డిమాండ్ చేస్తూ సోమవారం పలాస తహసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్వోలు నిరసన తెలియజేయగా, రెవెన్యూ అధికారులు వారికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వీఆర్వోల సంఘ ప్రధాన కార్యదర్శి కే శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ విఆర్ ఓలకు ఉదయం 10 నుంచి 10.30 గంటల లోపు, సాయంత్రం ఐదు నుంచి 6.30 గంటల వరకు గ్రామ వార్డు సచివాలయంలో హాజరు తప్పనిసరిగా వేయాలని నిభందన ఉందన్నారు. విఆర్ఓలు వివిద ప్రమాకర సంఘటలలో ఆయా ప్రాంతాలకు వెళ్ళి ఫీల్ట్ ఇన్స్పెక్షన్ చేసి విఆర్ ఓ నివేదిక ఇవ్వాల్సి ఉందని దీని వల్ల మళ్లి సచివాలయాలకు వచ్చి హాజరు వేయడం ఇబ్బందికరంగా మారిందని ఫీల్డ్ నుంచే హాజరు వేసుకునే విదంగా అవకాశాలు కల్పించాలన్నారు. అదే విదంగా ప్రతీ దృవీకరణ పత్రం మేన్యువల్ పద్ధతిలో చేసేందుకు రివెన్యూ కార్యాలయాలకు ఆయా దృవీకరణ ఫిర్యాదులు వివరాలు తీసుకువెళ్లి ఉన్నతాధికారులకు అందించాల్సి వస్తుందని దీని వల్ల ఎంతో సమయం వృధా అవుతుందని అందువల్ల విఆర్ లాగిన్ ద్వారా అన్లైన్లో దృవీకరణ పత్రాలు పరిశీలించే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని శాఖల అధికారులు విఆర్ ఓలకు వివిధ పనులపై ఉత్తర్వులు ఇవ్వడం వల్ల ఏ పని చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని విఆర్ ఓలకు రివెన్యూ హెడ్ క్వాటర్స్ ద్వారా మాత్రమే ఉత్తర్వులు అందే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు.వర్క్ టు రూల్ అమలు చేస్తుంటే ఉన్నతాధికారులు వీఆర్వోలకు షోకాజ్ నోటీసులు అందించి మరింత ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.తప్పులు తడకలుగా ఉన్న రీ సర్వే పాస్ బుక్కులను సరిచేసి అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు విఆర్ఓలకు సమయం ఇవ్వాలని ఆదేశించినప్పటికీ ఇక్కడ రెవెన్యూ ఉన్నతాధికారులు సమయం ఇవ్వకుండా వివిధ పనులు చెబుతూ మళ్లీ అదే తప్పులు తడకలతో పాస్ బుక్ అందించేందుకు తమపై ఒత్తిడి చేస్తున్నారన్నారు.వీఆర్వోలకు ఒత్తిడి వలన ఎంతోమంది అనారోగ్యానికి గురికావడంతో పాటు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దీనిని ఉన్నతాధికారులు గుర్తించి వీఆర్వోలపై ఒత్తిడి తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో ప్రసాద్,ఖగేశ్వరరావు, చంద్రమోహన్,జ్యోతి,కళ్యాణి, సర్వేయర్లు, వీఆర్ఏలు పాల్గొనగా వారికి రెవెన్యూ అధికారులు మద్దతు పలికారు

# వై.పి.యల్ విజేత ఫ్రెండ్స్ లెవెన్



నరసన్నపేట ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ : నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో వైఎంసిఏ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వైపిఎల్ డే అండ్ క్రికెట్ టోర్నమెంట్ లో క్రీడాకారుల అభిమానం మధ్య అత్యంత ఉత్కంఠ భరితంగా నిర్వహించారు. ఫైనల్ పోటీలను సోమవారం ఉదయం నాటికి పూర్తయ్యాయి. టోర్నీ విజేతగా ఫ్రెండ్స్ లెవెన్ జట్టు నిలవగా, రన్నర్ గా కంచిలి శ్రీరాంపురం జట్టు నిలిచింది. బెస్ట్ బ్యాట్స్మెన్ గా పృథ్వీరాజ్, బెస్ట్ బౌలర్గా సురేష్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ భార్గవ్ ఎంపికయ్యారు. విజేతలకు నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన బహుమతులు అంత చేశారు. ఆదివారం రాత్రి కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొన్నారు. క్రికెట్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలపై ఆసక్తి పెంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఆరోగ్యం వల్ల మానసిక స్థితి ఆరోగ్యవంతంగా ఉండి చక్కని ఆలోచనలతో అభివృద్ధివైపు అడుగులు వేస్తారని అన్నారు. యువత క్రీడల పై ఆసక్తి కొనసాగించి రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని సూచించారు. బ్యాటు బాలు పక్కకు పోయి చేతిలోకి సెల్ ఫోన్ వచ్చిందని, దానితో ఆరోగ్యము, ఆసక్తి రెండు మాయమైపోతున్నాయని, చరవాణి కి దూరంగా ఉండాలని, చరవాణి చెరసాల కాకూడదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల్లో ఉన్న క్రీడాశక్తి ని గుర్తించి వారిని ప్రోత్సహించాలన్నారు. క్రీడలకు క్రీడాకారులకు తన వంతు సంపూర్ణ సహకారం ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, నరసన్నపేట రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్, ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వచ్చిందని క్రీడాకారులు వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కామన్వెల్త్ గేమ్స్ను 2030 లో నిర్వహిస్తుందని, 2036 లో ఒలంపిక్స్ క్రీడలను కూడా నిర్వహించేందుకు మోడీ నాయకత్వంలో ఎన్డీఏ సర్కార్ సన్నద్ధమవుతుందని తెలియజేశారు. యువత డ్రగ్స్ జోలికి వెళ్లొద్దని, గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుతో జీవితం చిత్తువుతుందని, భవిష్యత్తు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. నరసన్నపేటలో నిర్వహించే వైపిఎల్ అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త, బగ్గు అర్చన, కాళింగా కార్పొరేషన్ చైర్మన్ రోణంకి కృష్ణమ నాయుడు, వై ఎం సి ఎ కార్యదర్శి గొద్దు చిట్టిబాబు, టిడిపి నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు. వైపీఎల్ విజయవంతంగా




నిర్వహించేందుకు సహకరించిన క్రీడాకారులకు, అభిమానులకు రాజకీయ నాయకులకు, సహాయ సహకారాలు అందించిన అందరికీ, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణలో అహర్నిశలో శ్రమించిన ఏ సి ఏ క్రికెట్ కోచ్ శ్రీనివాసరావు, నిర్వహణలో భాగస్వాములైన అందరికీ వైఎంసిఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు కృతజ్ఞతలు తెలియజేశారు

# లయన్ డా.'తెప్పల'కు సాహితీ శిరోమణి ప్రతిభా పురస్కారం



**పలాస, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్.**:డాక్టర్ లయన్ తెప్పల కృష్ణమూర్తికి సాహితీ శిరోమణి ప్రతిభా పురస్కారం లభించింది.శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో 163 వ జాతీయ శతాధిక కవి సమ్మేళనం శ్రీకాకుళం బాపూజీ కళా మందిర్ లో ఆదివారం జరుగగా పలాస కు చెందిన సీనియర్ రచయిత,జనజాగృతి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డా.తెప్పల కృష్ణ మూర్తి పాల్గొని 'అడుగు జాడలు' అను కవితా గానం చేసి ప్రశంసలు పొందారు.ఈ సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక సంస్థ కృష్ణ మూర్తి కి 'సాహితీ శిరోమణి ప్రతిభా పురస్కారం ప్రదానం చేస్తూ దుశ్శాలువా,ప్రశంసా పత్రం,జ్ఞాపిక,పగిడి,పూల మాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్,జాతీయ ప్రధాన కార్యదర్శి డా.టి పార్ధసారధి,ఉత్తరాంధ్ర అద్యక్షులు డబ్బీరు గోవింద రావు,మణిపాత్రుని నాగేశ్వర రావు పాల్గొన్నారు.తెప్పల కు పలువురు సాహితీ మిత్రులు అభినందనలు తెలిపారు.

సూర్య



## ప్రజా సమస్యలు పరిష్కారనికే జనతా వారధి



-బీజేపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు.

**కొత్తూరు ఫిబ్రవరి 16(మేజర్ న్యూస్ )** జిల్లా లో ప్రజా సమస్యలు పరిష్కారానికి బీజేపి ఆధ్వర్యంలో చేపట్టిన జనతా వారధి కార్యక్రమం ఆరు వారాలు గా విజయవంతం గా కొనసాగుతుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజా పిర్యాదుల విభాగంలో జిల్లా నలుమూలలు నుండి వచ్చిన పిర్యాదులను బీజేపి నేతలు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ తరపున జిల్లా రెవిన్యూ అధికారికి పిర్యాదులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సూర్య తో మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసం తమ దృష్టి కి తీసుకొని వస్తే వాటిని జిల్లాఅధికార యంత్రాంగం దృష్టికి తీసుకొని వెళ్లడం జరుగుతుందన్నారు. వాటిని తమ పార్టీ పర్యవేక్షణ లో పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారులు కు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ప్రజా సమస్యలు లక్ష్యం గా జనతా వారధి కమిటీ సభ్యులు కాకుండ బీజేపి నాయకులు పర్యవేక్షస్తారని అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా బీజేపి నేతలు పాల్గొన్నారు.

## టీడీపీ కూటమి బడ్జెట్ అబద్ధాల పుట్ట పేదవాడి కడుపు కొట్టే 'దగా' బడ్జెట్




**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 16:**రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా కంతకమని, ఇది కేవలం అంకెల గారడీ తప్ప సామాన్యుడికి చేకూరే లబ్ధి ఏమీ లేదని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అటకెక్కించి, సంక్షేమాన్ని విస్మరించిన ఈ బడ్జెట్ ప్రజలను వంచించడమేనన్నారు. ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం వంటి పథకాలకు బడ్జెట్‌లో భారీగా కోతలు విధించారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు, రైతులకు, మహిళలకు అండగా ఉంటామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చాక నిధుల కేటాయింపులో మొండిచేయి చూపారు. జగనన్న ప్రభుత్వ హయాంలో పేదలకు సంజీవనిలా ఉన్న ఆరోగ్యశ్రీ బకాయిల ఊసే ఈ బడ్జెట్‌లో లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ. 8,900 కోట్ల ఫీజు బకాయిల పరిస్థితి ఏంటో చెప్పకుండా ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటోందని దుయ్యబట్టారు. పొదుపు సంఘాల మహిళలకు ఇవ్వాల్సిన ఆసరా సాయానికి ప్రభుత్వం మంగళం పాడిందన్నారు. రాష్ట్ర సంపదను సృష్టిస్తామని చెప్పిన పాలకులు, ఉన్న సంపదను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. పేదల సొంతింటి కల కేవలం కాగితాలకే పరిమితమైందని, ఇళ్ల నిర్మాణ నిధులపై స్పష్టత లేదన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని చెప్పిన ప్రభుత్వం, నేడు రెండింటినీ తిరోగమనంలోకి నెట్టేసిందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలకు కోతలు విధిస్తూనే, మరోవైపు రకరకాల పన్నుల రూపంలో ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## ప్రజల ప్రస్తుత ప్రయాణ

## అవసరాలకు అనుగుణంగా రహదారిని విస్తరించాలి



**పాతపట్నం మేజర్ న్యూస్: ఫిబ్రవరి 16:**ఈ మరమ్మత్తులతో ప్రజాధనం దుర్వినియోగమే తప్పించి ప్రజలకు ఒరిగిందేమీ లేదు అని ప్రజల ప్రస్తుత ప్రయాణ అవసరాలకు అనుగుణంగా పూర్తిస్థాయి రహదారిని నిర్మించి ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ప్రయాణ సమస్యలను శాశ్వతముగా పరిష్కరించాలని మరమ్మత్తు పనులు జరుపు కుంటున్న రహదారిని పరిశీలించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజ సేవకుడు మరియు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి అన్నారు పాతపట్నం నుండి దూర ప్రాంతాలకు ఉన్న అత్యంత ప్రధానమైన రహదారులలో ఆల్ ఆంధ్ర రోడ్డు నుండి మెలియాపుట్టి వరకు ఉన్న ఈ రహదారి ఒకటి ఈ రహదారి నుండి రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ నడిపే బస్సులు మరియు భారీ వాహనాలతో పాటు అనేక రకాలు అయిన వాహనాలు కూడా అనునిత్యం ప్రయాణం సాగిస్తూ ఉన్నవి ఇదివరకే కురిసిన భారీ వర్షాల వలన ఈ రహదారి పూర్తిగా పాడైపోవడం వలన వాహనదారులు మరియు ప్రయాణికులు కూడా ఇబ్బందులు పడడంతో పాటు ప్రమాదాలకు కూడా గురి అవుతూ ఉన్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తూ కనీస మరమ్మత్తులు చేపట్టాలని సామాజిక బాధ్యతతో ఆనాడు నేను కోరడం జరిగింది అని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రతి పల్లెకు రహదారి సౌకర్యాన్ని కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అని ఈ ప్రభుత్వం రహదారులను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది అని అందువలన ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉన్నారు అని మేము అధికారంలోకి వచ్చిన వెంటనే నాణ్యతతో కూడిన మరమ్మత్తులు చేపట్టడంతో పాటు నూతనంగా రహదారులను కూడా నిర్మించడం జరుగుతుంది అన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలి అని అన్నారు సామాజికవేత్తగా ప్రచారం చేసుకుని ఒక అవకాశం ఇస్తే ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాను అని అన్న ఈ సామాజిక వేత్త అయిన ఈ నియోజకవర్గ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ప్రస్తుతం మరమ్మతులు చేపడుతున్న ఈ రహదారిని ఇదివరకే మరమ్మత్తులుచేపట్టిన అతి తక్కువ సమయానికే ఈ రహదారి తన గత వైభవాన్ని గుర్తుకు తెచ్చే విధంగా పాడైపోయి అభివృద్ధి పేరుతో మీరు చేసిన ఈ నమ్మక ద్రోహాన్ని మరియు వ్యాపారం కోసం వచ్చిన బ్రిటిష్ వారు ఆనాడు నిర్మించిన వారి నిర్మాణాలను కూడా గుర్తు చేసుకోవలసి వచ్చింది అని అన్నారు ప్రజా ప్రయోజనాల పేరుతో మీరు చేసిన ఈ కార్యక్రమం స్వార్థ ప్రయోజనాల కోసమే చేసినదిగా భావించవలసి వస్తుంది అని మీరు చేసిన ఈ అభివృద్ధిని ప్రజలు గమనిస్తూ ఉన్నారు అని అన్నారు ప్రస్తుతం చేస్తున్న ఈ మరమ్మత్తుల వలన ప్రజాధనం దుర్వినియోగమే తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు అని అందువలన ఈ రహదారి తో పాటు పాతపట్నం నుండి దూర ప్రాంతాలకు ఉన్న ప్రధాన రహదారులను ప్రజల ప్రస్తుత ప్రయాణ అవసరాలకు అనుగుణంగా విస్తరించి ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ప్రయాణ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనిపరిష్కరించాలని శాసనసభ్యుడు మామిడి గోవిందరావు ని మరియు ప్రభుత్వ యంత్రాంగాన్ని విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను అని బి నారాయణమూర్తి అన్నారు.

## పాల ఉత్పత్తిదారులకు స్టీల్ క్యాన్లు పంపిణీ



దేవరాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ : విశాఖ డెయిరీకి పాలు సరఫరా చేస్తున్న ములకలాపల్లి పాల ఉత్పత్తిదారులకు స్టీల్ క్యాన్లు పంపిణీ చేశారు. ఆ సంస్థ అర్హత కలిగిన 102 మంది పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహక బహుమతులుగా 5.0 లీటర్ల సామర్థ్యం కలిగిన ఎస్. ఎస్ స్టీలు క్యాన్లు పంపిణీ చేయడం పట్ల పాల ఉత్పత్తిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో సంఘ అధ్యక్షులు సి హెచ్. సంజీవి, వేతన కార్యదర్శి టి. ప్రసాదరావు, టెస్టర్ సి హెచ్. జగ్గారావు, గ్రామ పెద్దలు. పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్: మండలం జాతీయ రహదారి పాకివలస గ్రామ సమీపంలోని సర్వీసు రోడ్డులో సోమవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురికి గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళితే సారవకోట మండలం మధనాపురం గ్రామానికి చెందిన టి. రవి, కోటబొమ్మాళి మండలం బలరాంపురం గ్రామానికి చెందిన ఎం. జగదీష్, కె. లక్ష్మిలు మండలం పాకివలస గ్రామ సమీపంలోని సర్వీసు రోడ్డులో ద్విచక్రవాహనేలపై ఎదురెదురుగా వచ్చి ఒకరిని మరొకరు ఢి కొనడంతో ముగ్గురు గాయపడ్డారు. గాయపడిన వారిని 108 సహాయం స్థానిక ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐసత్యన్నారాయణ తెలిపారు. పోటో: 2. రోడ్డు ప్రమాధంలో గాయపడిన క్షేతగాత్రులు

## బొత్స సత్యనారాయణ కాలి గోటికు సరిపడని జబర్దస్త్ కిరాక్



**రణస్థలం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** ఎచ్చెర్ల నియోజకవర్గ వైసీపీ నాయకులు పిన్నింటి సాయికుమార్ రణస్థలం మండల కేంద్రం లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ ప్రెసిడెంట్ గా, మాజీ మంత్రి గా, మరీ ముఖ్యం గా ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ లకు అతీతంగా గౌరవం అందుకునే బొత్స సత్యనారాయణని అనుకరిస్తూ కిరాక్ ఆర్.పి. అనబడే జబర్దస్త్ స్టేజి నటుడు నిన్న మాట్లాడిన మాటలు హేయమని, సభ్యత సంస్కారం లేని మాటలు అని అన్నారు సత్తిబాబు కాలి గోటి కి కూడా సరిపడని ఆర్ పి వి చ్చి (ె ల ా వ ణ ల ం మానుకోకపోతే సత్తి బాబు అభిమానులమైన మేమే ఇంకెప్పుడు మాట్లాడకుండా నాలుక చీరుతామని హెచ్చరించారు, గౌరవ బొత్స సత్యనారాయణ హుందా రాజకీయాలు చేస్తూ నేటి యువ నాయకులకు గురువు గా, మార్గదర్శకులుగా ఉన్నారని, ఈ ప్రాంత ప్రజల అభిమానం చూరగొన్న నాయకులు గా ప్రజాసేవ లో 30 ఏళ్ళు పైబడి ఉన్నారని స్థాయి మరచి మాట్లాడటమే కాకుండ వారి ఉచ్చారణ,ఈ ప్రాంత యాస ని యాగతాళి చేస్తే నీకు పళ్ళు ఉడపీకుతామని అన్నారు. రాజకీయ విమర్శ చేసేటప్పుడు హుందాగ నిర్మాణత్మాకంగా ఉండాలే కానీ వ్యక్తిగతం గా ఉండరాధని,ఇంకోసారి నీ పిచ్చి యాగతాళి మానుకోకపోతే రోజులు అన్ని ఒకేలా ఉండవని తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు, బొత్స సత్యనారాయణ అనుచరులు అభిమానులు గా వారి నాయకత్వం లో పనిచేయడానికి మేము గర్వపడుతున్నామని అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్



**పోలాకి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:**ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పేర్కొన్నారు. పోలాకి మండలం, కత్తిరివానిపేట కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నియోజకవర్గంలో ప్రజలు వివిధ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా, సమస్యలు పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చేసే దిశగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజాదర్బార్ లో ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిశీలించి వాటిని పరిష్కారం చేసి అర్జీదారులకు తెలపాలని ఫోన్లో అధికారులను ఆదేశించారు.

## భూముల పరిరక్షణకు తుదివరకు పోరాటం చేస్తాం దళితులు

**-హైకోర్టును ఆశ్రయించైనా హక్కులు కాపాడుకుంటాం దళితులపై దాడులు, ఆస్తులు స్వాధీనానికి**

**-పంచదార్ల దళితులకు అండగా ప్రజా సంఘాలు**

**-ప్లకార్డులు పట్టుకుని దీక్షల్లో పాల్గొన్న చిన్నారులు**



అచ్యుతాపురం, రాంబిల్లి ఎలమంచిలి ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్:2 రాజ్యాంగ నిర్మాత అంబేడ్వర్ స్ఫూర్తితో తమ భూముల పరిరక్షణకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని పంచదార్ల దళితులు స్పష్టం చేశారు. 70 ఏళ్లుగా తమ ఆధీనంలో ఉన్న భూములను కాపాడుకోవాలనే లక్ష్యంతో 15 రోజులుగా ధర్నా కొనసాగిస్తున్నారు. భూముల వద్దే వంటావార్పు చేసుకుంటూ రుటుంబ సభ్యులతో కలిసి ఆందోళన చేపడుతున్న దళితులకు చిన్నారులు కూడా ప్లకార్డులు పట్టుకుని దీక్షల్లో పాల్గొంటున్నారు. ఈ ఉద్యమానికి వివిధప్రజా సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించారు. పైసా పరిహారం లేకుండా దూములు స్వాధీనం చేసుకోవాలన్న ప్రయత్నాలు దుర్మార్గమైన చర్యలని ప్రజా సంఘాల నేతలు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతఅధికారులను కుట్రలు పెరిగాయని ఆరోపించారు. జిల్లా మెజిస్ట్రేట్ హోదాలో ఉన్న కలెక్టర్ దళితులకు న్యాయం చేయకపోగా వారి భూములను వెనక్కి తీసుకునేందుడు. ఉపయోగించడం అన్యాయమని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రజాప్రతినిధిగా దళితులకు అండగా ఉండాల్సిన ఎమ్మెల్యే విజయ?్నచూద్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని, ఇది ధోరమైన విషయం అని ప్రజా సంఘాలు విమర్శించాయి. వైసీపీ మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, ద ప్రసాద్ దళితులకు మద్దతు. ప్రకటించారు. ఎస్ఆటెడ్ నిర్వాసితులకు భూములు ఇవ్వాలంటే దళితుల భూములే కావాలా? ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సాగులో లేని వందల ఎకరాల భూములను ఎందుకు వినియోగించడంలేదని దళితులు వర్శించారు. బడా బాబుల భూములను వదిలేసి, పేదల జీవనాధారమైన భూములను బాక్కోవడం ప్రభుత్వ దుర్మార్గానికి పరారాష్ట్ర అది ఆరోపించారు. రెండు మండలాల్లో ఉన్న ఖాళీ భూములను పట్టించుకోకుండా దళితుల భూములపై కుట్రులు చేస్తున్నారని తెలిపారు.

## కబాడీ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం



**మునగపాక ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్** :మండల కేంద్రమైన మునగపాక సంతబయల జూనియర్ హైటెక్ సభ్యులు ఆధ్వర్యంలో శరగడం కుమారు జ్ఞాపకార్థం నిర్వహించిన చెడుగుడు పోటీలో విజేతలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్ బహుమతి ప్రధానం చేశారు, ఈ సందర్భంగా పెంటకోట విజయ్ మాట్లాడుతూ స్నేహితుని జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం హైటెక్ సభ్యులు ను అభినందినీయమని అన్నారు, మొదటి బహుమతి లోకల్ గైస్, రెండో బహుమతి డేంజర్ గైస్, మూడవ బహుమతి జూనియర్ హైటెక్, నాలుగవ బహుమతి స్ట్రీట్ బాయ్స్, లకు పెంటకోట విజయ్, కాంద్రేగుల మణికంత, ఫైబర్ నెట్ అధినేత విల్లూరి నాయుడు, చేతుల మీదగా పంపిణీ చేశారు

## భక్తిశ్రద్ధలతో బ్రహ్మలింగేశ్వర స్వామిని దర్శించుకున్న స్పీకర్ అయన్నపాత్రుడు



**నర్సీపట్నం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్**:శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నర్సీపట్నం నియోజకవర్గంలోని బలిఘట్టం క్షేత్రం భక్తులతో పోటెత్తింది. సోమవారం గౌరవ స్పీకర్ చింతకాయల అయన్నపాత్రుడు తన సతీమణి పద్మావతితో కలిసి బ్రహ్మలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అయన్నపాత్రుడితో పాటు అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, విశాఖ మేయర్ ఫీల శ్రీనివాస్ కూడా స్వామివారిని దర్శించుకున్నారు .వీరికి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి దర్శనానంతరం స్వామివారి తీర్థప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు.అనంతరం అయన్నపాత్రుడు ఉత్తరవాహిని స్నాన ఘట్టాల వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న అల్పాహార వితరణ కార్యక్రమాలను పర్యవేక్షించి, నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, నిత్యం భగవన్నామ స్మరణ చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. పురాతన ఆలయాల చరిత్రను, విశిష్టతను నేటి తరం పిల్లలకు వివరించాల్సిన బాధ్యత పెద్దలపై ఉందన్నారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన బలిఘట్టం ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ,ఆర్డిఓ వివి రమణ, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఆలయ కమిటీ పాలక చైర్మన్, సభ్యులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### – స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్**:నర్సీపట్నం: ఆపదలో ఉన్న పేద ప్రజలను, ప్రమాదాలకు గురైన బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ ముందుంటారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కొనియాడారు. సోమవారం నర్సీపట్నంలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్పీకర్ మాట్లాడుతూ, కేవలం ఈ ఒక్కరోజే నియోజకవర్గానికి చెందిన నర్సీపట్నం మున్సిపాలిటీ 4, నర్సీపట్నం రూరల్ 2, నాతవరం మండలం 5, మాకవరపాలెం మండలం 2 మొత్తం కలిపి 13 మంది లబ్ధిదారులకు 17 లక్షల 36 వేల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు వెల్లడించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది తొమ్మిది నెలల స్వల్ప కాలంలోనే నర్సీపట్నం నియోజకవర్గంలో ఇప్పటివరకు 160 మంది బాధితులకు సుమారు ఒక కోటి 55 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఆకస్మిక ప్రమాదాలు జరిగినప్పుడు లేదా అనారోగ్య కారణాల వల్ల భారీ ఖర్చుతో కూడిన ఆపరేషన్లు చేయించుకోవాల్సి వచ్చినప్పుడు, పేద కుటుంబాలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గించాలనే మానవీయ కోణంలో ప్రభుత్వం ఈ సాయాన్ని అందిస్తోందని తెలిపారు. పార్టీ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజలందరికీ ఈ పథకం భరోసానిస్తుందని చెప్పారు. నర్సీపట్నం తరహాలోనే రాష్ట్రంలోని మొత్తం 175 నియోజకవర్గాల్లోనూ ముఖ్యమంత్రి ఈ సహాయాన్ని నిరంతరాయంగా అందిస్తున్నారని, ఇది ఎంతో మంది పేదలకు వరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా కొనసాగి, భవిష్యత్తులో మరింత మంది అర్హులైన పేదలకు న్యాయం జరగాలని స్పీకర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణమ్మ, మండల పార్టీ ప్రెసిడెంట్లు అప్పలనాయుడు, ఆర్ వై పాత్రుడు, నందిపల్లి వెంకటరమణ, మున్సిపాలిటీ నాయకులు పైల గోవిందు, రాజ్ కుమార్, శ్రీకాంత్, రూరల్ సీనియర్ నాయకులు శ్రీరంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరవాహిని వద్ద అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ



**నర్సీపట్నం, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్** :నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం ఉత్తర వాహిని వద్ద మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పుణ్యస్నానాలకు విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం వద్ద అన్నపూర్ణ అక్షయపాత్ర ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి స్వయంగా పాల్గొని భక్తులకు అల్పాహారాన్ని వడ్డించారు. సోమవారం ఉదయం 7 గంటల నుంచే భక్తులకు అల్పాహారం అందజేస్తూ వారి సేవలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. మహాశివరాత్రి పవిత్రతను చాటుతూ పుణ్యస్నానాల అనంతరం భక్తులు అల్పాహార స్వీకరించారు.

# టిడిపి అధ్యక్షులు బత్తులను కలిసిన పైలా



**దేవరాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్** : అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రెండవ సారి బాధ్యతలు చేపట్టిన రాష్ట్ర హోసింగ్ బోర్డు చైర్మన్ బత్తుల తాతయ్యబాబును మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తాతయ్యబాబు సారధ్యంలో పార్టీ మరింత బలోపేతమై, రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో శతశాతం విజయాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రెడ్డి రాము, మాజీ సర్పంచ్ బండారు దేముడు నాయుడు, గణేశ్వరరావు, పైలా యువ సేన అధ్యక్షులు గ్రట్రేడ్డి కొండలరావు, పెదగాడి శివ పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగిన ఆలయాలు

**- శివుడి దర్శనంతో పరవశించిన భక్తులు**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** మండలంలోని మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని శివాలయాలని సోమవారం ఉదయం భక్తులతో కిటకిటలాడాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆదిదంపతులైన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి పరమ పవిత్రమైన శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు జరిపారు. పరమేశ్వరుని దర్శనంతో శివాలయాలన్నీ శివనామస్మరణంతో మారుమోగాయి. మండలంలోని పెదనందిపల్లి, చిననందిపల్లి, వేచలం, ఎం. అలమండ, దేవరాపల్లి, తెనుగుపూడి, తిమిరాం గ్రామాలలోని శివాలయాలలో ఉమామహేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు ఉపవాస పూజలతో సోమవారం నాడు శివలింగానికి పూజించి దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తులు ప్రగాఢ విశ్వాసం. ఈ శివనామ ఘోషతో పల్లెల్లో ఆధ్యాత్మిక చింతన వెల్లివిరిసింది.

## టి.టి.ఏలు అనుసరిస్తున్న విధానం సరికాదు

**- నోటిఫికేషన్లో పేర్కొన్న విధంగా వేతనాలు అందిస్తున్నాము**




**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో వివిధ విభాగాలలో టెంపరరీ టీచింగ్ అరేంజ్ మెంట్ (టిటిఏ)గా 2025-26 విద్య సంవత్సరానికి గాను సేవలు అందిస్తున్న వారు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం సరికాదని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని తాత్కాలిక విధానంలో టిటిఏలుగా తీసుకోవడానికి ఇచ్చిన ప్రకటనలో వీరికి గంటకు రూ 750 చొప్పున థియరీ సబ్జెక్టులకు, రూ.500 చొప్పున లాట్కు చెల్లిస్తామని, సెమిస్టర్ వారీగా చెల్లించే మొత్తం వివరాలు స్పష్టంగా ముందుగానే పేర్కొన్నామన్నారు. దీనికి సమ్మతించి, వీరు నాటి నుంచి సేవలు అందించడం జరుగుతోందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నేడు టిటిఏలు ధర్నాలు చేయడం, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నినాదాలు చేయడం సరికాదన్నారు. వ్యక్తిగత దూషణకు దిగడాన్ని ఖండిస్తున్నామన్నారు. అదే విధంగా వీరు తమకు కేటాయించిన తరగతులను నిర్దిష్ట సమయంలో పూర్తిచేసి, తమ ఇతర వృత్తిపరమైన బాధ్యతలను, విధులను నిర్వహించుకునే వెసులుబాటు సైతం కల్పించడం జరిగిందని గుర్తుచేసారు. గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్ ఆధారంగా వీరు విశ్వవిద్యాలయ నియమ నిబంధనలకు సమ్మతించి సేవలు దించడానికి అంగీకరించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. మరియు వీరిని తాత్కాలిక బోధన ఏర్పాట్లలో భాగంగా తరగతులు కేటాయించామన్నారు. వీరు నోటిఫికేషన్లో పేర్కొన్న అంశాలకు భిన్నంగా నేడు ధర్నాలు, నిరసనలు చేపట్టడం విశ్వవిద్యాలయ ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించడం నిబంధనలను ఉల్లంఘిస్తూ, చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించడమేనని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు, టిటిఏలకు సంబంధించిన ప్రతిపాదనలు పరిగణలో ఉందన్నారు. ఇదే విషయాన్ని గతంలో తనను కలిసిన టిటిఏలుగా సేవలందిస్తున్న వారికి పలుమార్లు స్వయంగా తెలియజేయడం జరిగిందన్నారు.

# జలం లేని జలజీవన్ మిషన్

**- ఆనందపురం మండలంలోని బంటు పల్లి గ్రామ పంచాయతీలో**



**ఆనందపురం, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** ఒక సంవత్సర కాలం నుండి మంచినీళ్లకు ఇబ్బందులు పడుతున్నారు జలజీవన్ మిషన్ పనులు మొదలుపెట్టినప్పటికీ ఆరకూరగా ఎక్కడబడితే అక్కడ మధ్యలో ఆపేశారు కాలనీ నుండి బంటుపల్లి వారి కల్లాల వరకు వచ్చే త్రాగునీటి పైపులను పూర్తిగా రెండు చోట్ల చెడిపోవడం వల్ల పనులు చేపట్టినప్పటికీ నిర్లక్ష్యంతో చేయడం వల్ల మరల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు పరిస్థితి మారిపోయింది సుమారు 7 నెలలు క్రితం కాలనీ, చందక వారి కల్లాల వద్ద త్రాగునీటి పైప్లైన్ పూర్తిగా చెడిపోవడం వల్ల భూమి నుండి వచ్చే వాటర్ అంతా బయటికి పోతుంది దానివలన బస్ స్టాప్ వద్ద ట్యాంక్ లోకి వాటర్ వెళ్లడం లేదు తద్వారా వచ్చే త్రాగునీటి కుళాయిలకు నీరు లేక ప్రజలు తరచూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు గ్రామపంచాయతీ కార్యాలయం పక్కనే బంటుబిల్లి వారి కల్లాలకు సుమారు 7 నెలల నుంచి త్రాగునీరు లేదంటే విడ్డూరంగా ఉంది పదే పదే అధికారులు అడిగినప్పటికీ ఇదిగో చేస్తాం అదిగో చేస్తాం మొక్కుబడిగా మాటలు చెబుతూ కాలయాప న చేస్తున్నారు తప్ప పనులు చేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తారు ఇదే విషయంపై గత వారం రోజుల క్రితం జలజీవన్ మిషన్ వర్కర్లను అడగగా వారం రోజుల్లో పైప్ లైన్లు మరమ్మత్తులు పూర్తిస్థాయిలో చేస్తామని చెప్పారు కానీ ఇప్పుడు వరకు ఎక్కడా కూడా పనిచేసే దాఖలాలు కనిపించలేదు గతంలో పైప్లైన్ మరమ్మత్తులు చేసినప్పటికీ నిర్లక్ష్యంగా చేయడం వల్ల కథ మరల మొదటగా వచ్చింది. ఇప్పటికైనా అధికారులు శ్రద్ధ వహించి పనులు చేస్తామని గుంతలు ఏర్పాటు చేసి వదిలేసిన ప్రాంతంలో పనులు మొదలుపెట్టి లైన్లో మరమ్మత్తులు పూర్తిస్థాయిలో చేసి త్రాగునీరు అందించాలని స్థానికులు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# లక్ష్మీపురంలో భూములు రైతులవా?రాజులవా?

**- రికార్డులన్నీ మా పేరు మీదే ఉన్నాయంటున్న రైతులు!!**

**- కోర్టు ఆర్డర్ మాకు అనుకూలంగా ఇచ్చిందని చెబుతున్న రాజులు!! -లి చోద్యం చూస్తున్న అధికారులు!!**



**భీమిలి, ఫిబ్రవరి 16, మేజర్‌న్యూస్:** మజ్జివలస గ్రామ రెవిన్యూ లో రైతులకు, రాజులకు మధ్య భూ వివాదం తారా స్తాయికి చేరింది. మేము తరతరాలుగా మా పూర్వీకుల కాలం నుండి నాటి నుండి నేటి వరకు సాగు హక్కు అనుభవంలో ఉంటూ జీవిస్తున్నామని, ప్రస్తుత భీమునిపట్నం తహశీల్దార్ పైల రామారావు నిబంధనలకు విరుద్ధంగా, కనీస విచారణ చేయకుండా మా భూములను అక్రమంగా ఇతరుల పేర్లపై వెబ్ ల్యాండ్‌లో నమోదు చేశారని లక్ష్మీపురం రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. తహశీల్దార్ ఇటువంటి అక్రమాలకు పాల్పడడం వల్ల రైతులకు తీవ్రమైన అన్యాయము చేసి రైతులు పట్ల చాలా కఠినంగా ప్రవర్తించి కనీసం భూమి మీద ఎవరున్నారో ఎవరు లేరు అని విచారణ చేయకుండా మరి మజ్జివలస గ్రామానికి చెందినటువంటి దాట్ల కుమార జగన్నాథ రాజు గారికి తో కుమ్మక్కై వారి పేరు మీద తహసీల్దార్ వారు ఎటువంటి హక్కు లేని, ఎటువంటి అనుభవంలోనూ లేనటువంటి వ్యక్తులు పేర్లను అక్రమంగా వెబ్ ల్యాండ్ లో నమోదు చేయడం, మరి వెంటనే ఈ దాట్ల కుమారు జగన్నాథ రాజు గారు వాళ్ళ కుమారుడు పేరున మరియు వారి కోడలు పేరున గిఫ్ట్ సెటిల్మెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయడం, రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఈ తప్పుడు దస్తావేజులు పట్టుకొని న్యాయస్థానం కి వెళ్లి కోర్టు నుండి వాళ్లకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నారని రైతులు తెలిపారు. అదే విధంగా మా గ్రామానికి చెందినటువంటి కొంతమంది వ్యక్తులు బ్రోకర్లు లాగా తయారయ్యి దాట్ల కుమార జగన్నాథ రాజు గారికి సహాయ సహకారాలు అందిస్తు రైతుల దగ్గర డబ్బులు కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

**- రైతులు మమ్మల్ని మోసం చేశారంటున్న వి జె జె రాజు!!**

మజ్జివలస గ్రామ కాపురస్తుడు అయిన నేను అనగా దాట్ల.వి.జే.జే. రాజు మా తండ్రి కీ.శే.దాట్ల జగన్నాద రాజు (మాజీ శాసనసభ్యులు) జమిందారు మరియు ఇనామ్ దారుడు వారసుడు ని.మా తండ్రి పేరున ఇనామ్ సెటిల్మెంట్ లో సుమారు 100 ఎకరాలు భూమి ని రైతులు కు 46 ఎకరాల 44 సెంట్లు భూమి ని మా తండ్రి పేరున ఇనామ్ ఏక్ట్ ప్రకారం గా 1996 సం లో సర్వే నిర్వహించి అప్పటి రెవెన్యూ అధికారులు రైతులకు రెండు భాగాలుగా,ఇనామి దారుడైన మా తండ్రి పేరున 1 వాటా గా సర్వే చేసి సెటిల్మెంట్ చేసి ఉన్నారు.తరువాత కాలంలో రైతులు పట్టాదారు పాస్ పుస్తకాలు కు పలు దపాలుగా ప్రభుత్వానికి విన్నవించుకోవడం తో (2005 సం లో) అప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వ ఆదేశాలు మేరకు అప్పటి రెవెన్యూ అధికారులు మజ్జివలస గ్రామంలో పెద్దలని,ఇనామ్ దారులను పిలిపించి గ్రామ సభ నిర్వహించి 1996 సం సెటిల్మెంట్ ప్రకారం ప్రతీ సర్వే నెం మీద సర్వే నిర్వహించి రైతులు రాజులు దగ్గర కొనుగోలు చేసినటు వంటి భూములకు పూర్తీ విస్తీర్ణం గా పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది.అదే విదంగా ఇనామి దారుడు దగ్గర శిస్తులకు భూమి సాగు చేసుకొన్న రైతులకు రెండు బాగాలు, 1 భాగం ఇనామి దారుడు కు పాస్ పుస్తకాలు మంజూరు చేసి ఉన్నారు.దరిమిల 2013 సం లో రెవెన్యూ రికార్డులు కంప్యూటరీకరణ చేసేటప్పుడు మాకు సంబంధించిన మా తండ్రి డీ.జే.రాజు పేరున ఉండవలసిన 46 ఎకరాల 44 సెంట్లు భూమి 33 ఎకరాల కు మాత్రమే 1బి.ఇవ్వడం జరిగింది.సుమారు 11 ఎకరాల 44 సెంట్లు భూమి అప్పటకే కొంత మంది రైతులు ఎటువంటి ఆధారాలు లేకుండా మా తండ్రి పేరు డీ.జే. రాజు పేరు ను తీసేసి రైతులు పేరు మీద రెవెన్యూ అధికారులు ఆన్ లైన్ చేయడం జరిగింది.ఈ విషయం పై రెవెన్యూ అధికారులు కు పలుమార్లు మేము ఫిర్యాదు చేయడం జరిగింది.మేము ఇచ్చిన పిర్యాదు పై రెవెన్యు అధికారులు పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు సమస్య పరిష్కారం చేయలేదు.తరువాత కొంత మంది పెద్దలు మా వద్ద కు వచ్చి మా వాటాగా ఉన్నటు వంటి భూములకు రైతులకు మాకు మధ్య ఒక ఒప్పందం కుదుర్చుకొని సుమారు 10 ఎకరాలు రైతులు పేరున రిజిస్ట్రేషన్ పూర్వకంగా మా అన్ రిజిస్టర్డ్ పూర్వకంగానూ రెవెన్యూ అధికారులు కు స్టేట్మెంట్ ఇచ్చి రైతులు పేరున 1బి లో అడంగళ్ లో చేసుకొన్న విదంగా మేము సహకరించాము.ఇంకా మిగిలి ఉన్న 25 ఎకరాలు మా తండ్రి అయినటువంటి డీ.జే.రాజు పేరు మీద 1బి నమోదు అయి ఉన్నది.2024 సం లో జగనన్న రీ సర్వే మాకు ఉన్న 25 ఎకరాలలో రెవెన్యూ అధికారులు కు మా యొక్క రికార్డులు ఇచ్చి మా పేరున నమోదు చేయవలసినది గా కోరడం జరిగింది.అయితే 25 ఎకరాలలో సుమారు 3 ఎకరాలు 41 సెంట్లు భూమి మా తండ్రి అయినటువంటి డీ.జే.రాజు పేరున నమోదు చేయకుండా పలువురు రైతులు పేరు మీద నమోదు చేసి ఉన్నారు.రీ సర్వే పై మజ్జివలస గ్రామంలో సం లో గ్రామ సభ నిర్వహించగా పైన తెలపబడిన 3 ఎకరాల 41 సెంట్లు ను అప్పటి రెవెన్యూ రీసర్వే డిప్యూటీ తాశీల్థారు, సచివాలయం సర్వేయర్,గ్రామ వీఆర్వో,అప్పటి యంఆర్వో అంతా కలిసి లక్ష్మీపురం పంచాయతీ కి చెందిన కనకల ఆదినారాయణ అనే మధ్య వర్తి ద్వారా రైతులు దగ్గర పైన పేర్కొన్న 3 ఎకరాల 41 సెంట్లు భూమి ని రైతులు పేరు మీద నమోదు చేసి ఉన్నారు.ఈ విషయం మాకు తెలిసిన వెంటనే అప్పటి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజన్ అదికారి,మండల యంఆర్వో వారికి ఫిర్యాదు చేసి ఉన్నాము.కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు అప్పుడు ఉన్నటువంటి యంఆర్వో, విఆర్వో లకు మా తండ్రి డీ.జే.రాజు పేరు మీద ఉన్నటువంటి భూములను వారసలమైన మేము అఫిడవిటి ఇచ్చిన మేరకు నా పేరు అనగా దాట్ల.వి.కే.జే.జే.రాజు పేరు మీద రెవెన్యూ రికార్డుల్లో 1బి అడంగళ్ మంజూరు చేయడం జరిగింది.దీనిపై రాజకీయంగా మా కుటుంబాన్ని అభాసుపాలు చేయాలనే కుట్రలో భాగంగా విశాఖ జిల్లా స్థాయి ప్రజా ప్రతినిది సూచనలు తో, ప్రోబల్యంతో లక్ష్మీపురం లో కొంత మంది తెలుగు దేశం నాయకులు ను కార్యకర్తలను రెచ్చగొట్టి మా మీద లేనిపోని నిరాదారమైన ఆరోపణలు చేయడం సరైన విదానం కాదని. జమీందారులైన మా తండ్రి దాట్ల జగన్నాథ రాజు భూములను రైతులకు ఉచితంగా పంచి పెట్టిన చరిత్ర మా కుటుంబం కి ఉంది.మా తండ్రి మజ్జివలస,లక్ష్మి పురం, సింగనబంద, లింగాల పేట,బి.ఆర్ తాళ్ళవలస ఇలా పలు చోట్ల 25 రెవెన్యూ గ్రామాల్లో రైతులు కు భూమి ని ఉచితంగా పంచి పెట్టిన చరిత్ర మా కుటుంబం కి ఉంది. చిల్లర నాయకులు తో మాపై చేస్తున్న లేనిపోని ఆరోపణలు నిరాదారమైనవి.మా వద్ద భూములకు సంబంధించిన 1)సెటిల్మెంట్ ఫెయిర్ అడంగళ్,2)అడంగళ్ 3) 1బి మొదలగునవి మా తండ్రి దాట్ల జగన్నాథ రాజు పేరు మీద అన్ని రికార్డులు మా వద్ద ఉన్నాయి.మాపై ఆరోపణలు చేసిన వారి దగ్గర ఎలాంటి ఆధారాలు లేవని అన్నారు. ఏది ఏమైనప్పటికీ లక్ష్మీపురం గ్రామంలో ఉన్నటువంటి ఈ భూ వివాదంపై అధికారులు చొరవ తీసుకోవాలని స్థానికంగా ఉన్న ప్రజలు కోరుకుంటున్నారు.

# యువకులలకు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం



అచ్చుతాపురం ఫిబ్రవరి16మేజర్ న్యూస్: అచ్చుతాపురం మండలం ఎస్ ఈ జెడ్ కాలనీ పరిధిలో ఎక్కువ మంది యువకులు గంజాయి మరియు మత్తు పదార్థాలకు బానిస అవుతున్నందున యువత అందరికీ మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా ఉండేందుకు అవగాహన కల్పించే నిమిత్తం ఈరోజు అచ్చుతాపురం సిఐ చంద్రశేఖర రావు మరియు ఎస్ఐ సుధాకర్ మొత్తు పదార్థాలు మరియు సైబర్ క్రైమ్ వంటే నేరాలకు సంబంధించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు

# ఎం.అలమండలో భ్రమరాంబ మల్లికార్జునుడికి ప్రత్యేక పూజలు

**- భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్** : మండలంలోని ఎం.అలమండ గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని భక్తులతో పాటు, చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం భారీ అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమానికి ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పోతల నాయుడు, కృష్ణవేణి దంపతులు అన్నసంతర్పణ కార్యక్రమానికి రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఈ శివాలయానికి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి, శివనామ భజనలతో ఆ గ్రామంలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది.

# మాకవరపాలెం గ్రామానికి డంపింగ్ యార్డ్ కు స్థలం కేటాయించాలి



**మాకవరపాలెం ,ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్:**మాకవరపాలెం మండల కేంద్రం తో పాటు 12 వార్డులు కలిగిన మేజర్ పంచాయతీ లో చెత్త వేయడానికి స్థలం కేటాయింపు చేయాలని సోమవారం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ అల్లంపల్లి శిరీష మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాకవరపాలెం గ్రామానికి చెత్త వేయడానికి స్థలం లేకపోవడంతో తీవ్ర ఇబ్బంది కి గురి కావలసి వస్తుందని అన్నారు. ప్రస్తుతము గ్రామంలో సేకరించిన చెత్తను కొండల అగ్రహారం సర్పానది సమీపంలో వేయడం జరుగుతుందని అన్నారు. నది పక్కన వేయడంతో కొండల గ్రహారం గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి మంగళవారం వారపు సంత కావడంతో మండల నలుమూలల నుంచి అధిక సంఖ్యలో రైతులు తమ వ్యవసాయ పంటలు మార్కెట్ కి తీసుకు రావడం జరుగుతుందని దీంతో గ్రామంలో చెత్తకు పోతుందని వాపోయారు. డంపింగ్ యార్డకు స్థలం కేటాయించి సమస్యకు పరిష్కార మార్గం చూపించాలని తాసిల్దార్ కి కోరారు.

# అవంతి లో మహాశివరాత్రి పర్వదినాన యోగా ఆసనాలు



**మాకవరపాలెం ,ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్:** స్థానిక మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో మాఘమాసం, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం విద్యార్థుల తో 108 సూర్య నమస్కారాలు చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోహనరావు మాట్లాడుతూ ప్రతీరోజు 108 సూర్య నమస్కారాలు చేయడం వల్ల శరీరానికి వ్యాయామం, మానసిక స్థిరత్వం, మానసిక ఉల్లాసం, గుండెజబ్బులు నియంత్రణ చేయవచ్చని తెలిపారు. కళాశాల యోగ శిక్షకులు త్రినాథ్, చంద్రిక మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు రోజు సూర్య నమస్కారాలు చేయడం ద్వారా ఆరోగ్యం మన సొంతమని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కార్యాలయసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు మరింత ఆరోగ్య వంతంగా ఉండాలని ఉజ్వల

# పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు



మేజర్ న్యూస్ విమాడుగుల సోమవారం మాడుగుల:, చీడికాడ, మండలాలకు చెందిన సుమారు 850 మందికి వంట గ్యాస్ సెట్లలును పంపిణీ జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శతకం పట్టు ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు, ప్రధానమంత్రి మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ఉద్దేశమని ఆయన తెలిపారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా మైదాన ప్రాంతాలలో గిరిజనులను త్వరలో "ఐ.టీ.డీ.ఏ"లోకి విలీనం చేయడానికి చర్చించామని కొద్ది నెలల్లో పురోగతిని సాధించవచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖ జిల్లా పినగాడి గ్రామం నుండి మాడుగుల నియోజకవర్గం కె .కోటపాడు మీదుగా పాడేరు వెళ్ళడానికి నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి చర్చలు జరుగుతున్నాయని త్వరలో సదరు రహదారి నిర్మాణానికి సిద్ధం కావడం జరుగుతుందని చెప్పారు. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రిమండలి నుండి అంగీకారం త్వరలో రావచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే రమాదేవి, సివిల్ సప్లై అధికారులు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, పెద్దేరు జలాశయం చైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, పార్టీ జిల్లా కార్యదర్శి ఉండూరు దేముడు, పార్టీ మండల అధ్యక్ష లు నందారపు సన్యాసిరావు మండల ప్రధాన కార్యదర్శి, పుప్పాల రమేష్, పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు, పుప్పాల లక్ష్మీనారాయణ, వద్దాది జయంతి భూపతి దేవవర్మ, క్లస్టర్ ఇంచార్జ్ లు బి శెట్టి విజయలక్ష్మి వడ్డీ రాజకుమార్ సీనియర్ కార్యకర్త సి.హెచ్ త్రిమూర్తి, వమ్మలి సర్పంచ్ సుంకరి సింహాచలం నాయుడు, కింతలి ఎంపీటీసీ నాయకుడు , జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు మరువాడ ఈశ్వరరావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు పుట్ట గంగయ్య, మోలిపాక స్వామి, జన సేన పార్టీ నాయకులు శివాజీ, రొబ్బా మహేష్, పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు పోతురాజు బాబు ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు





**రావికమతం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్** : మండలంలో చీమలపాడు పంచాయతీ కళ్యాణపులావ కళ్యాణ పోతురాజు బాబు ఆలయ ఉత్సవాలకు సోమవారం కూడా భక్తులు భారీగా తరలివచ్చారు. ఊహించిన దానికి భిన్నంగా భక్తులు తరలి రావడంతో రిజర్వాయర్లోని స్నాన ఘాట్లు, రిజర్వాయర్ కు వెళ్లే దారి, అన్న ప్రసాద వితరణ స్టాళ్లు, దర్శనానికి ఏర్పాటుచేసిన క్యూలైన్లు కిక్కేరిసిపోయేయి. ఎక్కువ మంది భక్తులు రిజర్వాయర్లో స్నానం చేసి క్యూ లైన్ లోకి వెళ్ళకుండా బయట నుండే నమస్కారం చేయడం కనిపించింది. అన్నప్రసాద వితరణ టాల్స్ కూడా భక్తులతో నిండిపోవడంతో ఎక్కువమంది ప్రసాదం స్వీకరించకుండానే వెనుతిరి గారు. సోమవారం కూడా దొండపూడి నుంచి కళ్యాణకుల వరకు ఉన్న ఎనిమిది కిలోమీటర్ల రహదారిలో ద్విచక్ర వాహనాలు బస్సులు, కారులు రాకపోకలు సాగించినప్పటికీ ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీసులు దారిపొడిగిన బందోబస్తు నిర్వహించారు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ స్వామివారిని దర్శించుకున్నారు. ఎండోమెంట్ శాఖ పూర్ణకుంభంతో కలెక్టర్ కు ఆహ్వానం పలికారు. అనకాపల్లి డిఎస్పి శ్రావణి క్షేత్రంలో బస చేసి బందోబస్తు ఏర్పాట్లు సమీక్షించారు. అన్నప్రసాదాలు తయారీలో స్వయంగా ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.రాజు పాల్గొని గరిట తిప్పారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో 'సరదా' సుడిగాలి.



అనకాపల్లి, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్: పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో సోమవారం మధ్యాహ్నం ఓ సరదా సుడిగాలి యువకులను అత్యంత ఆహ్లాదానికి గురిచేసింది. సాధారణంగా అమెరికా లాంటి దేశాల్లో ఎక్కువగా కనిపించే ఈ టోర్నడో (సుడిగాలి) అనకాపల్లిలో హఠాత్తుగా ప్రత్యక్షం కావడంతో మొదట్లో కాస్త కంగారుపడినా కాసేపటికే అది సరదా సుడిగాలిగా కావరావడంతో అక్కడ ఆటలాడుకునే యువకులు కేరింతలు పెడుతూ వీడియోలు తీసి ఆనందించారు. అది కాస్త సోషల్ మీడీయాలో వైరల్ కాలడంతో పట్టణమంతా చర్చానీయాశంగా ఈ సరదా సుడిగాలి మారింది. సహజంగా తుఫాన్ల సమయంలో కనిపించే ఈ సుడిగాలి హఠాత్తుగా కానరావడంతో అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో యువకులు ఆటలు ఆడుకుంటున్న సమయంలో మెల్లగా ప్రారంభమై క్రమేణా పెద్దదై తాటి చెట్టు పరిమాణంలో గ్రౌండ్ అంతా కలియ తిరగడంతో అంతా ప్రాణభయంతో పరుగులు తీశారు. అదృష్టవశాత్తూ ఎవరికీ ఎటువంటి ప్రమాదం సంభవించడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు

## దళితులకు ఇచ్చిన డిపట్ట భూములను ఇల్లు స్థలాలు పేరుతో కాజేస్తున్నారని చేస్తున్న దీక్షకు మద్దతుగా నేడు దళిత సంఘాలు మద్దతు

అచ్చుతాపురం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్..పంచదార్ల గ్రామ దళితులకు 50 ఏళ్ల క్రితం ఇచ్చిన అసైన్డ్ భూములను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే కుట్ర జరుగుతుందిలి నోటీసులు జారీ చేశారులి. లిదీన్ని వ్యతిరేకిస్తూ అసైన్డ్ రైతులు 15 రోజులుగా పోరాటశీ చేస్తున్నారు. వీరికి మద్దతుగాతేదీ 17/02/26 మంగళవారం ఉదయం 11 గంటలకు విదసం (విస్తృత దళిత సంఘాల) ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ నిరసన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటిస్తుంది. ఎస్ ఈ జెడ్ నిర్వాసితులకు ఇంటి స్థలాలు అందించడం పేరుతో పేదల కడుపు కొడుతున్నారని ఆరోపించారు. జిల్లా మెజిస్ట్రేట్గా పేదలకు న్యాయం చేయాల్సిన కలెక్టర్ ఇది చేయకుండా పొట్ట కొట్టే పని చేయడం అన్యాయమన్నారు దీనిపై హైకోర్టులో కేసు వేస్తామని కలెక్టర్ పై వ్యక్తిగతంగా కూడా న్యాయ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. నియోజకవర్గ ప్రజలు ప్రతినిధిగా ఎమ్మెల్యే అసెంబ్లీలో దళితులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించాలని ఇది చేయలేదని మండిపడ్డారు. దళితులకు అన్యాయం చేయాలనుకుంటే జనసేనకు ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాల్సి వస్తుందని ప్రకటించారు.

## నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినము



అనకాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా 17వ తేదిన అనగా మంగళవారం జరిగే " జాతీయ నులిపురుగుల నిర్మూలన దినము"లో భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విద్యాశాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖలు సంయుక్తంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎం. హైమవతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాలో గల 1 నుండి 19 సంవత్సరముల వయసు గల 3 లక్షల 11 వేల 885 మంది బాల బాలికలకు అనగా జిల్లాలో 1908 అంగన్వాడి, 1424 ప్రభుత్వ, ఎయిడెడ్ పాటశాలలు, 432 ప్రైవేటు పాటశాలలలో చదివే విద్యార్ధిని విద్యార్ధులకు, కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తము ఆల్బెండజోల్ మాత్రలను ఉచితముగా ఇస్తారన్నారు. ఈ నిమిత్తం అనకాపల్లి జిల్లాకు గాను 3 లక్షల 26 వేలు ఆల్బెండజోల్ మాత్రలను వచ్చాయని, వాటన్నిటిని ఇప్పటికే పిహెచ్సిలకు పంపిణీ చేశామన్నారు. ఈ నిమిత్తము జిల్లాలో అన్నీ పీహెచ్సీల వద్ద ఏర్పాట్లు చేయించామని, 1 సంవత్సరము నుండి రెండు సంవత్సరముల వయసు గల పిల్లలకు సగము మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలని, రెండు నుండి పంతొమ్మిది సంవత్సరముల వయసు గల వారికి పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అర గంట తరువాత చప్పరించేటట్లు చూడాలన్నారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఈ మాత్రను చప్పరించడం వలన ఎటువంటి దుష్పరినామాలు కలుగవని తెలియజేశారు. మంగళవారం జరిగే కార్యక్రమంలో ఈ మాత్రను తప్పక వేసుకోవలసినదిగా ఆమె విజ్ఞప్తి చేసారు. అలాగే ఈ నెల 1వ తేదీన ఈ మాత్రలను తీసుకోలేని బాల బాలికలకు తిరిగి 24వ తేదీన మరల వేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## గర్ణికం యువకుడు నిర్మించిన చిత్రం శివం



రావికమతం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్: రావికమతం మండలం గర్ణికం గ్రామానికి చెందిన కేశం శెట్టి సాయి శ్రీనివాస్ ( మణికంఠ ) దర్శకత్వం రూపుదిద్దుకున్న చిత్ర టీజర్ ను సోమవారం దగ్గుబాటి పురందేశ్వరి విడుదల చేశారు. ఆమె స్వగృహంలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో టీజర్ తో పాటు ఫస్ట్ లుక్ కూడా విడుదల చేశారు. సినిమాలపై మోజుతో షార్ట్ ఫిలింలు తీస్తున్న సాయి శ్రీనివాస్ బిగ్ స్క్రీన్ కు వెళ్లి మొట్టమొదటిగా శివం శైవం సినిమా ను తెరకెక్కించలన్న కాంక్షతో ఈ సినిమాను ఎంచుకున్నారు.. షూటింగ్ తో పాటు ఇతర కార్యక్రమాలు పూర్తయి అతి త్వరలోనే రిలీజ్ కు సిద్ధంగా ఉందని సాయి శ్రీనివాస్ తెలిపారు. రావికమతం మండలం నుంచి ఇప్పటికే పలువురు సినీ పరిశ్రమలో ఉన్నప్పటికీ గర్నికం గ్రామం నుంచి సాయి శ్రీనివాస్ ఒక్కరే సినీ పరిశ్రమకు వెళ్లారు. ఇతను మరింత ఎదగాలని ఈ ప్రాంత యువకులు ఆకాంక్షించారు. సోమవారం అంతా గర్మికం రావికమతంలో ఈ సినిమాపై చర్చ జరుగుతుంది.

## గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు



యలమంచిలి(అనకావల్లి), ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్: గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు మరో ముందడుగు వేశారు. యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులో గత కొంతకాలంగా పరారీలో ఉన్న ఒడిశా రాష్ట్రానికి చెందిన నిందితుడిని పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. ?వివరాల్లోకి వెళ్తే..అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ ఆదేశాల మేరకు, యలమంచిలి సర్కిల్ సిఐ ఎస్.ధనుంజయరావు పర్యవేక్షణలో గాలింపు చర్యలు చేపట్టారు. యలమంచిలి రూరల్ ఎస్సై ఉపేంద్ర బృందం పక్కా సమాచారంతో ఈ ఆపరేషన్ను నిర్వహించారు. యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 266/23 ఎన్డీపీఎస్ యాక్ట్ కింద నమోదైన కేసులో నిందితుడు ప్రధాన పాత్రధారిచేపల కార్తీక్, నివాసం: కటక్, ఒడిశా రాష్ట్రం. నిందితుడిపై ఉన్న నాన్-బెయిలబుల్ వారెంట్ను అమలు చేస్తూ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని విశాఖపట్నంలోని ఎంఎస్జే కోర్టు (మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి కోర్టు) ముందు హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడికి కోర్టు రిమాండ్ విధించగా సెంట్రల్ జైలుకు తరలించారు. ?మత్తు పదార్థాల అక్రమ రవాణాకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాలకు ఒడిగట్టినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

# గంటవానిపాలెంలో చోరీ



మునగపాక ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ మండలం పరిధిలోని గంటవాని పాలెం గ్రామంలో ఆదివారం రాత్రి సుమారు 11.00 గంటల సమయంలో కరణం ఉమావతి, భర్త శ్రీనివాసరావు నివాసంలో దొంగతనం జరిగినట్లు మునగపాక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేశారు . వారి ఇంటిలోని కొన్ని బంగారు ఆభరణాలు అపహరించబడినట్లు బాధితులు తెలియజేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, సీఐ ధనంజయ నాయుడు, ఎస్సై పి ప్రసాద్ రావు, క్లూస్ టీం,సంఘటన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. నిందితులను గుర్తించి పట్టుకునేందుకు పై అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై పి ప్రసాదరావు తెలిపారు, పోలీస్ సిబ్బంది ధనరాజ్, రమణ, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## బిల్ గేట్స్ తో వి సి లోచర్చ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ జాయింట్



అనకాపల్లి ప్రతినిధి ,ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్: గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ అమరావతి పర్యటనలో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రులు, కార్యదర్సులతో గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ బృందంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా సంజీవని ప్రాజెక్ట్, కృత్రిమ మేధస్సు (ఏ.ఐ ) ఆధారిత వ్యవసాయం, విద్యా, ఆరోగ్య రంగాలలో చేపట్టిన ప్రాజెక్టులపై మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకులు, గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్ తో కలిసి చర్చించారు. వివిధ శాఖల అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని వివిధ జిల్లాల కలెక్టర్లు ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్టీజిఎస్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గురించి ముఖ్యమంత్రి బిల్ గేట్స్ కు తెలియజేసారు. ప్రాజెక్ట్ సంజీవని అమలుకు గేట్స్ ఫౌండేషన్ కృత్రిమ మేధస్సు (ఏ.ఐ) సాంకేతిక సహాయం అందించనున్నట్లు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి వర్చువల్ గా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్ శౌర్య మాన్ పటేల్, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి. రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## 23 గ్రామ పంచాయతీలకు కొత్త స్వచ్ఛ రథాలు




హిరమండలం ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్: హిరమండలం మండల పరిషత్ కార్యాలయం పరిధిలోని 23 గ్రామ పంచాయతీలకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మంత్రి , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కృషితో 35000/-రూపాయల విలువైన నూతన స్వచ్ఛ రథాలను మండల డెవలప్మెంట్ అధికారి, జి .ఎస్. డబ్ల్యు .ఎస్ అధికారి, సర్పంచ్ లు, కూటమి నాయకుల సమక్షంలో అందజేశారు పాతబడిన స్వచ్ఛ రథలతో పారిశుద్ధ్య కార్మికులు పడుతున్న కష్టాలను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల పై ఆర్థిక భారం పడకుండా కొత్త స్వచ్ఛ రథాలను ఇచ్చినట్లు స్థానిక కూటమి నాయకులు తెలిపారు.

# మార్టూరు క్వారీల్లో శ్రీరాజా దోపిడి



**నకాపల్లి, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్;** మండలంలోని మార్టూరు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబరు ఒకటిలో శ్రీరాజా ప్రాజెక్టు అనుమతులు తీసుకుంది. తీసుకున్న అనుమతులకు మించి తవ్వకాలు చేస్తున్నారని, అసలు వారు తీసుకున్న క్వారీ లీజు ఎప్పటి నుంచి ఎప్పటి వరకు ఉందని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏడాదికి ఎంత మేరకు తవ్వకాలు చేసుకోమని అనుమతులు ఇచ్చిందన్న ప్రశ్నలకు మైన్స్ అధికారులు మౌనం వహిస్తున్నారు. గత ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరంలో జరిపిన తవ్వకాల చిట్టా సవివరంగా సమాచార హక్కు చట్టం 2005 మేరకు నకలు ఇవ్వాలని వైఎస్సార్సీపీ మండల యూత్ ప్రెసిడెంట్ బాదవు హరికృష్ణ గత ఏడాది డిసెంబర్ 28వ తేదీన అనకాపల్లి మైన్స్ ఏడీ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. కాగా దరఖాస్తు గడువు తీరేవరకు వేచి ఉండి చావుకబురు చల్లగా చెప్పారు. పాపం ఆఫీసులో సాఫ్ట్‌వేర్ పనిచేయడం లేదట. ఆఫీసులో సాఫ్ట్ వేర్ పని చేయకపోతే మరి వీరంతా ఏం చేస్తున్నట్లు ఇందులో మైన్స్ అధికారుల పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. కుంటి సాకులు చెబుతూ సమాచార హక్కు చట్టాన్ని అపహాస్యం చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక ఏడాది కాలంలో ఎంత తవ్వారో ఆన్ లైన్ బిల్లుల చూసి చెప్పడానికి సిస్టమ్ పనిచేయడం లేదు సరే మరి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చిన అనుమతి సంగతేంటి? ఈ అనుమతులు ప్రజాభిప్రాయ సేకరణ రోజే ఇచ్చుంటారు కదా! వాటినెందుకు చెప్పలేదు.



# సీఎం సార్ అతిథి ఆధ్యాపకులు సమస్యలను పరిష్కరించండి



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ :** ఆంధ్ర యూనివర్సిటీ లో పనిచేస్తున్నటువంటి అతిథులు నిరసన దీక్షలు నాలుగవ రోజుకు చేరాయి ముఖ్యంగా మిలాన్ 2026 సందర్భంగా విశాఖపట్నం ఇచ్చేనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి విన్నవించును ఏమనగా ఆంధ్ర యూని వర్సిటీలో అతిథి యోధ్యాపకులు గత పది సంవత్సరాలు పైగా పని చేస్తూ ఉన్నారు. అదే రకంగా వీరు పేపర్ కు రూ 45000 రూపాయలు మరియు నెలకు సుమారుగా రూ 8000 రూపాయలు వేతనంతో పనిచేస్తూ ఉన్నారు. రాష్ట్రంలోని ఇతర యూనివర్సిటీలో మాదిరిగా మాకు కూడా నెలవారి జీతాలు యూజీసీ నిబంధనల ప్రకారం ఇవ్వాలని కోరుతున్నాము రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అతిథ్యపకుల సమస్యలను పరిష్కరించ వలసిందిగా కోరుచున్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గారిని కూడా మా యొక్క సమస్యని వివరించి ఉన్నాము ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లటానికి పోలీస్ శాఖ వారు సహకరించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం సురేష్ మీనన్ డాక్టర్ శేషు, పవన్, మురళి, ప్రసాద్ త్రినాథ్, విక్రమ్, భాను, శిరీష్, పద్మజ, కళ్యాణి, కోమలి, దుర్గ, దివ్య, వెంకట్, పీతాని ప్రసాద్, కృష్ణమూర్తి, రవి ,ప్రశాంత్, లక్ష్మి, నాయుడు తదితరులు పాల్గొన్నారు

# పుట్టుకతో వచ్చే గుండె సమస్యలు భయపడాల్సినవి కావు



**ఆరిలోవ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :**కొంతమంది పిల్లలు పుట్టుకతోనే గుండె లోపాలతో జన్మిస్తారు. అయితే ఇది భయపడాల్సిన విషయం కాదని, సరైన సమయంలో గుర్తించి చికిత్స అందిస్తే ఆ పిల్లలు కూడా ఇతర పిల్లల మాదిరిగానే ఆరోగ్యంగా, ఆనందంగా జీవించగలరని మెడికవర్ హాస్పిటల్స్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డా. అశోక్ తెలిపారు. 'కాన్జెనిటల్ హార్ట్ డిసీజ్ అవగాహన వారం' సందర్భంగా ఆయన ఈ విషయాలు వెల్లడించారు. భారతదేశంలో ప్రతి వెయ్యి మంది శిశువుల్లో సుమారు 8 నుంచి 12 మంది పుట్టుకతోనే గుండె సమస్యలతో జన్మిస్తున్నారని ఆయన చెప్పారు. దాదాపు ప్రతి 100 మందిలో ఒకరికి ఈ సమస్య ఉండే అవకాశం ఉందన్నారు. వీరిలో కొంతమందికి పుట్టిన వెంటనే లేదా మొదటి కొన్ని వారాల్లోనే చికిత్స అవసరం అవుతుందని తెలిపారు. కానీ చాలామంది తల్లిదండ్రులు లక్షణాలుపిల్లలలో కనిపిస్తే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని డా. అశోక్ సూచించారు. సుమారు 500 మంది సకాలంలో చికిత్స పొందిన పిల్లలు స్కూల్‌కు వెళ్లి, చదువులు చదువుకుంటూ, ఇతర పిల్లల మాదిరిగానే చురుకుగా జీవిస్తున్నా "తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటే పిల్లల జీవితాలు సురక్షితంగా ఉంటాయి. చిన్న లక్షణాలనూ నిర్లక్ష్యం చేయకండి. సరైన సమయంలో చికిత్స అందితే చిన్న గుండెలు కూడా పెద్ద ఆశలతో భవిష్యత్తు వైపు ముందుకు సాగుతాయి," అని డా. అశోక్ అన్నారు.

# ఘనంగా పెదగదిలి శివాలయం వార్షికోత్సవ వేడుకలు



**ఆరిలోవ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :**పూజల్లో పాల్గొన్న మాజీ మేయర్ గొలగాని జీవీఎంసీ 12వ వార్డు పెద్దగదిలి గ్రామంలో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయం వార్షికోత్సవ వేడుకల్లోమహా విశాఖ నగర మాజీ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శ్రీనివాస్ పాల్గొని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయం 24వ వార్షికోత్సవం పూర్తిచేసుకుని 25 లోకి అడుగు పెట్టడం చాలా ఆనందదాయకం అని చెప్పారు. అలాగే ప్రతి ఏటా పెదగదిలి గ్రామ కమిటీ మరియు గ్రామ ప్రజలు ఈ యొక్క వార్షికోత్సవం క్రమం తప్పకుండా ప్రతి ఏటా శివరాత్రి ముందు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది అలాగే మహాశివుడు ఆశీస్సులు విశాఖ ప్రజలపై ఉండాలని ఆమె కోరారు. ఆలయ ముఖ్య నాయకులు ధూళి రఘు, అధ్యక్షులు ఒమ్మి వెంకట అప్పారావు, కార్యదర్శి బొట్ట రమణ ఆధ్వర్యంలో మహా శివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుండే భక్తులు మహాశివుని దర్శించుకునేందుకు ఆలయం వద్ద బారులు తీరారు. భక్తులకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ సభ్యులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. సాయంత్రం ఆలయ ప్రాంగణం వద్ద నరసన్నపేట వాస్తవ్యులు శాంతారావు బృందం వారిచే ఏర్పాటు చేసిన బుర్రకథ అందరినీ ఆనందదాయకం చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కోశాధికారి పెసల శ్రీనివాసరావు, కడుపుట్ల వాసు, జోగా వెంకట అప్పారావు తో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వర్సిటీలలో ప్రపంచ స్థాయి పరిశోధనలకు "స్పార్క్" దోహదం

**-గీతం కేన్సర్ రీసెర్చి కాన్‌క్లేవ్ లో నిపుణులు**



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వ విద్యాశాఖ ద్వారా అమలు చేస్తున్న స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ అకడమిక్ మరియు రీసెర్చి కొలాబిరేషన్ (స్పార్క్) కార్యక్రమం భారతదేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో పరిశోధనా వాతావరణాన్ని మెరుగుపరచడానికి ముఖ్యంగా ప్రపంచ స్థాయి పరిశోధనలకు జరగడానికి రూపొందించిన ఒక ప్రముఖ పథకమని స్పార్క్ కోర్ గ్రూప్ కమిటి సభ్యులు ప్రొఫెసర్ సోమనాథ్ ఘోష్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని జీవ శాస్త్రాల (లైఫ్ సైన్సెస్) విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అంతర్జాతీయ స్పార్క్ క్యాన్సర్ రీసెర్చి కాన్క్లేవ్ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన ఈ విషయాన్ని తెలిపారు. ఈ సదస్సును గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, అమెరికాలోని ఒరెగాన్ హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీ కి చెందిన నైట్ సెంటర్ ఫర్ ఎక్స్‌పరిమెంటల్ థెరప్యూటిక్స్ సహకారంతో నిర్వహించింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్పార్క్ కార్య క్రమాన్ని వినియోగించుకోవడం ద్వారా అధ్యాపకులు మరియు పరిశోధకులు చిన్న స్థాయి, వ్యక్తిగత పరిశోధనలకే పరిమితం కాకుండా, ప్రపంచ స్థాయి మరియు అనువర్తిత (ట్రాన్స్‌లేషనల్) పరిశోధనల వైపు ముందుకు సాగవచ్చన్నారు. స్పార్క్ కార్యక్రమం ద్వారా దేశంలోని విద్యాలయాలలో పరిశోధనలు జరిపే వారిని అంతర్జాతీయ సంస్థలతో కలసి సంయుక్త అధ్యయనాల వైపు నడిపించడం జరగుతోందన్నారు. దీని వల్ల దేశంలోని పరిశోధకుల నెట్వర్క్ అంతర్జాతీయంగా విస్తరిస్తుందని ఆయన అభి ప్రాయపడ్డారు. విద్యాలయాలలో జరిగే పరిశోధనలు ప్రయోగశాలల గోడల మధ్య లేదా సిద్ధాంత పరిమితుల్లోనే ఉండకుండా, సమాజం, ఆర్థిక వ్యవస్థ మరియు పర్యావరణానికి సంబంధించిన అత్యవసర సమస్యలకు పరిష్కారాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. పరిశోధనలు ప్రయోగికంగా సహకారంతో కూడినదిగా ఉండి, సాధారణ ప్రజల రోజువారీ జీవితంపై ప్రభావం చూపే సమస్యలకు సమాధానాలు ఇవ్వాలన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ మాట్లాడుతూ గీతం విశ్వవిద్యాలయంలో పరిశోధనలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలను కొనసాగించేందుకు రూ. 100 కోట్ల వ్యయంతో పరిశోధనా ప్రయోగశాలలను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. పరిశ్రమలు మరియు ఇతర విద్యాసంస్థల పరిశోధకులకు సహితం గీతం విశ్వవిద్యాలయ ప్రయోగశాలలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. బోధన, పరిశోధనలతో పాటు విద్యార్థులలో స్టార్టప్‌లు, పరిశ్రమలు స్థాపించడానికి అవసరమైన నైపుణ్యాలను పెంచడం కోసం బోస్టన్‌లోని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ మద్దతుతో వెంచర్ డెవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ద్వారా వివిధ కార్యక్రమాలు చేపడతున్నామ న్నారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిమా ఎస్.దాధిచి గీతం విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న క్యాన్సర్ సంబంధిత పరిశోధన ప్రాజెక్టులను వివరించారు. కార్యక్రమంలో జీవశాస్త్రాల విభాగం సీనియర్ ప్రొఫెసర్ ఎమ్.రామారావు గీతంలో దాదాపు 15 రకాల కేన్సర్లపై పరిశోధనలు జరుగుతున్నాయని వెల్లడించారు. జీవ శాస్త్ర విభాగం అధిపతి డాక్టర్ నీరజ్ కుమార్ మిశ్ర, ఒరెగాన్ హెల్త్ అండ్ సైన్స్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ సంజయ్ మల్హోత్ర, డాక్టర్ పి.వాసుదేవరాజు, అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.